
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక



వంటవారు కావలెను

ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో
నూతనంగా ఏర్పాటు చేయనున్న టిఫిన్ మరియు మినిమీల్స్
హోటల్ నందు పని చేసేందుకు అనుభవం కల్గిన వంట వారు కావలెను.
కుటుంబంతో వచ్చి పని చేయవలెను. వసతి, భోజనం ఉచితం.

Contact : 9966665060

సంపుటి : 1 సంచిక : 301 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 18 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 301 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 18 September 2024 PAGES : 8 PRICE : 5/-



# ప్రతి ఇంటికి రూ.25 వేలు ఆర్థికసాయం

- ఏపీ సీఎం చంద్రబాబు మీడియా సమావేశం
- చిరువ్యాపారులకు రూ.10 వేలు
- నష్టపోయిన ఎంఎస్ఎంఈలకు ఆర్థికసాయం
- పంటలకు వరద సాయం ప్రకటించిన ఏపీ సీఎం

**విజయవాడ**

ఏపీ సీఎం చంద్రబాబు మీడియా సమావేశం ఏర్పాటు చేసి వరదసాయం వివరాలు ప్రకటించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రతి ఇంటికి రూ.25 వేలు ఆర్థిక సాయం చేస్తున్నామని తెలిపారు. మొదటి అంతస్తులో ఉండేవారికి రూ.10 వేలు ఇస్తామని వెల్లడించారు. ఇళ్లలో నీళ్లు వచ్చిన బాధితులకు రూ.10 వేలు ఇస్తామని వివరించారు. చిరువ్యాపారులకు రూ.25 వేలు ఇస్తామని, నష్టపోయిన ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు)లకు ఆర్థికసాయం అందిస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. రూ.40 లక్షల నుంచి రూ.1.5 కోట్ల టర్నోవర్ ఉన్న ఎంఎస్ఎంఈలకు రూ.1 లక్ష సాయం అందిస్తామని చెప్పారు. రూ.1.5 కోట్లకు పైగా టర్నోవర్ ఉన్న ఎంఎస్ఎంఈలకు రూ.1.5 లక్షలు అందిస్తామని చెప్పారు. బైకుల బీమా, మరమ్మతులకు సంబంధించి 9 వేలకు పైగా క్లెయిమ్ లు ఉన్నాయని... బైకుల యజమానులు రూ.71 కోట్ల మేర క్లెయిమ్ లు దాఖలు చేశారని చంద్రబాబు వివరించారు. రూ.6 కోట్లు చెల్లించగా, ఇంకా 6 వేల క్లెయిమ్ లు పెండింగ్ లో ఉన్నాయని వెల్లడించారు. త్రిచక్రవాహన దారులకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందిస్తున్నామని, ద్విచక్రవాహనాలకు రూ.3 వేలు ఇస్తున్నామని చెప్పారు. ఎడ్లబండ్లు కోల్పోయిన వారికి కొత్త బండ్లు అందజేస్తామని వెల్లడించారు. ఇక, చేనేత కార్మికులకు రూ.15 వేలు, మగ్గం కోల్పోయిన చేనేత కార్మికులకు రూ.25 వేలు, ఫిషింగ్ బోట్ల నెట్ దెబ్బతిని పాక్షికంగా ధ్వంసమైతే రూ.9 వేలు, ఫిషింగ్ బోట్ల నెట్ దెబ్బతిని పూర్తిగా ధ్వంసమైతే రూ.20 వేలు, మోటార్ ఫిషింగ్ బోట్ల నెట్ దెబ్బతిని పూర్తిగా ధ్వంసమైతే రూ.25 వేలు, ఒక హెక్టారులో - మిగతా3లో



## వంట నూనె ధరలు పెంచవద్దు

- అప్పటి వరకు సరిపడా నిల్వలు ఉన్నాయి...
- దిగుమతి సుంకాన్ని అదనుగా తీసుకొని ధరలు పెంచవద్దని సూచన
- మరో 50 రోజుల స్టాక్ ఉందని వెల్లడించిన కేంద్ర ప్రభుత్వం
- రైతుల ప్రయోజనం కోసం సుంకాన్ని పెంచిన కేంద్రం



## ఫేక్ జగన్ నువ్వు మారవు...

- నీ ఫేక్ మూకలు అస్సలు మారరు: మంత్రి నారా లోకేశ్
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోపై లోకేశ్ స్పందన
- ఇలా ఫేక్ చేయబట్టే 151 నుంచి 11 సీట్లకు వచ్చావంటూ జగన్ పై వ్యంగ్యం
- శ్రీవారితో పెట్టుకోవద్దు... ఒక్క సీటు కూడా లేకుండా పోతావ్ అని వార్నింగ్

**విజయవాడ**

సోషల్ మీడియాలో కనిపిస్తున్న ఓ వీడియో సోషల్ మీడియాలో కలకలంర రేపింది. రాష్ట్రమంత్రి గుమ్మిడి సంధ్యారాణి కుటుంబ సభ్యులు తిరుమల కొండపై అపచారానికి పాల్పడ్డారంటూ దుమారం రేగింది. దీనిపై గుమ్మిడి సంధ్యారాణి కూడా వివరణ ఇచ్చారు. - మిగతా3లో

# దసరా నాటికి నామినేటెడ్ పోస్టులు

- పొత్తులో భాగంగా సీట్లు దక్కని వారు నామినేటెడ్ పోస్టులపై ఆశలు
- మూడు పార్టీల మధ్య సమన్యాయం పాటించాల్సిన అవసరం సీఎం చంద్రబాబుపై పడింది
- అందుకే నామినేటెడ్ పోస్టుల ప్రకటన జాప్యం అవుతోంది
- అయితే కూటమి ప్రభుత్వం తొలిసారిగా ఒక నామినేటెడ్ పోస్టును భర్తీచేసింది
- అనూహ్యంగా ఓ మాజీ అధికారికి పదవి ప్రకటించింది.



**విజయవాడ**


ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు అవుతోంది. ఇంకా నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభం కాలేదు.అదిగో ఇదిగో అంటూ కాలయాపన జరుగుతోంది.మూడు పార్టీలు కలిపి 164 అసెంబ్లీ, 21 పార్లమెంట్ స్థానాల్లో విజయం సాధించాయి. అయితే పొత్తులో భాగంగా సీట్లు దక్కని వారు నామినేటెడ్ పోస్టులపై ఆశలు పెట్టుకున్నారు. మూడు పార్టీల నేతలు పదవుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. ఆశావహుల జాబితా కూడా అధికంగా ఉంది. దీంతో ఎవరికి ఏ పదవి ఇవ్వాలో - మిగతా3లో



## భారత్ నిజాయతీ ఆకట్టుకుంది

- బిల్‌గేట్స్ ప్రశంసలు
- పోషకాహార లోపం సమస్య పరిష్కారంలో మెచ్చుకోలు
- భారత్‌కు 'ఏ' రేటింగ్ ఇచ్చిన మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు
- విద్య విషయంలో బహుశా 'బీ' రేటింగ్ ఇవ్వొచ్చని వ్యాఖ్య

# ఆధారాలతోనే ఐపీఎస్‌ల సస్పెండ్



- ముంబై సినీ నటి కేసులో ఎవరిపాత్ర ఉన్నా చర్యలు తప్పవు : ఏపీ మంత్రి అనిత
- ఆ ముగ్గురు ఐపీఎస్ ల వెనుక ఎంత పెద్దవారు ఉన్నా ఉపేక్షించం
- ఆధారాలతోనే ముగ్గురు ఐపీఎస్‌లను సస్పెండ్ చేశామన్న అనిత
- వారి వెనుక సూత్రధారులున్నా, సలహాదారులున్నా వదలబోమని హెచ్చరిక
- బోట్ లో బ్యారేజీని గుద్దించిన వాళ్లు టెర్రరిస్టులకన్నా డేంజరస్ అని వ్యాఖ్య

**అమరావతి**

ముంబై హీరోయిన్ జెత్వానీ కేసులో పోలీసుల విచారణ కొనసాగుతోందని ఏపీ హెూంమంత్రి అనిత చెప్పారు. సస్పెండ్ అయిన ముగ్గురు ఐపీఎస్ అధికారుల కారణంగా ఎంతో మంది బలయ్యారని... విచారణలో వెలుగు చూసిన ఆధారాలతోనే వారిని సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ ముగ్గురు ఐపీఎస్ ల వెనుక ఎంత పెద్దవారు ఉన్నా ఉపేక్షించబోమని చెప్పారు. సూత్రధారులున్నా, సలహాదారులు ఉన్నా వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ముంబై సినీనటి కాదంబరి జత్వాని కేసులో ఎవరి పాత్ర ఉన్నా చర్యలు తీసుకుంటామని ఏపీ హెూంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు . ఈ కేసుపై చట్టబద్ధంగానే దర్యాప్తు జరుగుతుందని, తగిన ఆధారాలు ఉండటం వల్లే ముగ్గురు ఐపీఎస్‌లను సస్పెన్షన్ చేశామని వెల్లడించారు.

విజయవాడలో ప్రకాశం బ్యారేజీ వద్ద మూడు పడవలు వెలికితీత పనులను ఇరిగేషన్‌శాఖ మంత్రి రామానాయుడుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. కేసులో ఐపీఎస్ అధికారులను బలి చేశారన్న వ్యాఖ్యలను ఆమె తప్పుపట్టారు. బలి చేయడం కాదని మహిళకు న్యాయం చేయడమని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బలైన వారు చాలా మంది ఉన్నారని విమర్శించారు. విచారణలో ఎంత మంది పేర్లు వచ్చినా వారందరిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. 250 టన్నుల మూడు బోట్లను ప్రకాశం బ్యారేజీకి వదిలి - మిగతా3లో




## అది చంద్రబాబుకే సాధ్యమయింది

రామ్మోహన్ నాయుడు

- 10 రోజుల్లోనే విజయవాడలో సాధారణ పరిస్థితి తీసుకొచ్చారన్న రామ్మోహన్ నాయుడు
- చంద్రబాబు సీఎం కావడం ఏపీ ప్రజల అదృష్టమని వ్యాఖ్య
- వైసీపీ నేతలు పద్ధతి మార్చుకోవాలని హితవు

# దసరా నాటికి నామినేటెడ్ పోస్టులు

-మొదటిపేజీ తరువాయి



కసరత్తు జరుగుతోంది. మూడు పార్టీల మధ్య సమన్వాయం పాటించాల్సిన అవసరం సీఎం చంద్రబాబుపై పడింది. అందుకే నామినేటెడ్ పోస్టుల ప్రకటన జాప్యం అవుతోంది. అయితే కూటమి ప్రభుత్వం తొలిసారిగా ఒక నామినేటెడ్ పోస్టును భర్తీచేసింది. అనూహ్యంగా ఓ మాజీ అధికారికి పదవి ప్రకటించింది. ఏపీలో కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ గా మాజీ ఐఏఎస్ అధికారి కృష్ణయ్య నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయించింది. వెను వెంటనే ఉత్తర్వులు కూడా జారీచేసింది. దీంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఏపీలో తొలి నామినేటెడ్ పదవి ఇదే. మూడు పార్టీల మధ్య ఎటువంటి అభ్యంతరాలు లేకుండా.. బీసీ వర్గానికి చెందిన ఓ మాజీ ఐఏఎస్ అధికారిని చంద్రబాబు ఎంపిక చేశారు. దీనిపై కృష్ణయ్య ఎంతగానో సంతోషం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు ఆయన. ఇలా ఉత్తర్వులు వచ్చాయో లేదో కృష్ణయ్య పదవి బాధ్యతలు చేపట్టారు. పిసిబి చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కృష్ణయ్య టిడిపి కేంద్ర కార్యాలయానికి మర్యాదపూర్వకంగా వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఏర్పాటు చేసిన కేక్ కట్ చేశారు. తన సంతోషాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అశోక్ బాబు, నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ గురజాల మాల్యాద్రితో పాటు టిడిపి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. దసరా నాటికి నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని చంద్రబాబు భావిస్తున్నారు. అన్ని పదవులు ఒకేసారి కాకుండా విడతల వారీగా నియమించాలని నిర్ణయించారు. ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి చాలామంది పోటీకి దూరమయ్యారు. పొత్తుల్లో భాగంగా మారిన సమీకరణలతో చాలామంది టిక్కెట్లు త్యాగం చేశారు. అటువంటి వారిలో దేవినేని ఉమా ఒకరు. ఆయనకు ఆర్టీసీ చైర్మన్ పదవి కట్టబెట్టనున్నట్లు తెలుస్తోంది. ప్రవీణ్ కుమార్ రెడ్డికి ఏపీఐఐసీ చైర్మన్, పట్టాభికి పౌరసరఫరాల కార్పొరేషన్, మాజీమంత్రి పీతల సుజాతకు ఎస్సీ కమిషన్, మరో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కు ఎస్టీ కమిషన్ పోస్టులు ఖరారు అయినట్లు తెలుస్తోంది. జనసేనతో పొత్తు విషయంలో చాలామంది టిడిపి నేతలు వెనక్కి తగ్గారు. అందులో ఆలపాటి రాజా ఒకరు. జనసేన కీలక నేతనాదెండ్ల మనోహర్ కోసం ఆయన తెనాలి సీటును వదులుకున్నారు. అందుకే ఆలపాటి రాజాకు అమరావతికి సంబంధించి కీలక బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో 90 వరకు కార్పొరేషన్లు ఉన్నాయి. వాటిలో చైర్మన్లు, అందులో మెంబర్లు కలిసి వందల్లో నే పోస్టులు ఉన్నాయి ఇవి ఒకేసారి కాకుండా విడతల వారీగా భర్తీ చేస్తారని తెలుస్తోంది. తొలి విడతగా 30%పదవులు ప్రకటిస్తారని సమాచారం. ఇప్పటికే నామినేటెడ్ పోస్టుల ప్రకటనకు సంబంధించి జాప్యం జరిగింది. ఆగస్టు 15 నాటికి ప్రకటిస్తారని ప్రచారం జరిగింది. ఐ విఆర్ఎస్ ద్వారా సర్వే కూడా చేపట్టారు. నామినేటెడ్ పోస్టులకు సంబంధించి పేర్లను సహకరించారు. పార్టీ శ్రేణులతో పాటు ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించారు. అయితే సాంకేతికపరమైన అంశాలతో పాటు ఇటీవల వచ్చిన వరదలతో ఎప్పటికప్పుడు ఈ పోస్టుల ప్రకటనలో జాప్యం జరుగుతూ వచ్చింది. అయితే దసరాకు ముందే నామినేటెడ్ పోస్టుల ప్రకటన ఉంటుందని తెలుస్తోంది. దసరా నాటికి 30% పదవులు భర్తీ చేయాలని డిసైడ్ అయ్యారు. కొత్త ఫార్ములా తో చంద్రబాబు ఈ నియామకాలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. టిడిపికి 60, జనసేనకు 30, బిజెపికి 10% పదవులు కేటాయించనున్నట్లు సమాచారం. అయితే అంతకంటే ముందే ఓ మాజీ ఐఏఎస్ అధికారికి నామినేటెడ్ పోస్ట్ కేటాయించడం విశేషం.

# బ్రహ్మంగారి కాలజ్ఞానంపై చర్చ

**విజయవాడ :** ఐదు రోజులుగా తెలుగు రాష్ట్రాలు వర్షాలకు అతలాకుతలం అవుతున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో మూడు రోజులు రెండు రాష్ట్రాల్లో కుంభవృష్టి కురిసింది. ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, తెలంగాణలో ఉమ్మడి ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలపై వాన ప్రభావం ఎక్కువగా ఉంది. తీవ్ర నష్టం జరిగింది. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. రవాణా వ్యవస్థ అస్తవ్యస్తమైంది. చెరువులు, కుంటలకు గండ్లు పడ్డాయి. ఇక విజయవాడలో బుడమేరు పొంగడంతో నగరం 40 శాతం నీట మునిగింది. 3 లక్షల మంది ఇబ్బంది పడుతున్నారు. లక్ష ఇళ్లలోకి వరద చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఐదు రోజులుగా విజయవాడలోని పలు కాలనీలు నీటిలోనే ఉన్నాయి. మరోవైపు మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలు మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు విజయవాడతోపాటు, తెలుగు రాష్ట్రాల్లో బ్రహ్మంగారి కాలజ్ఞానంపై చర్చ జరుగుతోంది. ఎప్పుడూ లేని స్థాయిలో భారీ వర్షపాతం నమోదు కావడంతో, నదులు ప్రాజెక్టులు నిండిపోయి విజయవాడను నీళ్లతో నింపేసాయి. ముఖ్యంగా బుడమేరు వాగు వెనక్కి ప్రవహిస్తుండడంతో ఆ సమీప ప్రాంతాల్లోని నివాస గృహాలు చాలావరకు ముంపులోనే ఉన్నాయి. వేలాది మంది నిరాశ్రయులు అయ్యారు. చుట్టుపక్కల ఉన్న వాగులన్నీ పోటెత్తి విజయవాడ నగరాన్ని ముంచేశాయి. నగరంలో ఎక్కడ చూసినా వరద నీదే దర్శనమిస్తుండడంతో ప్రజలు ఇంటి నుంచి బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు. విరామం లేకుండా కురుస్తున్న వర్షాలు కూడా సహాయక చర్యలకు ఆటంకం



కలిగిస్తున్నాయి. ఇప్పటికే వేలాది మందిని పునరవాస కేంద్రాలకు తరలించి వారికి అన్ని ఏర్పాట్లు చేశారు. ఇంకా కొంతమంది ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు. బెజవాడ గతంలో ఎప్పుడు లేని విధంగా ముంపునకు గురవడంతో వీర బ్రహ్మంగారి కాలజ్ఞానం నిజం అవుతుందా అనే చర్చ మొదలైంది. పోతులూరి వీరబ్రహ్మం స్వామి చెప్పినట్లుగా ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారి ముక్కుపుడకను వరదనీరు తాకుతుందని కాలజ్ఞానంలో ప్రస్తావించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు వరదలను చూస్తుంటే.. అదే నిజమయ్యేట్టు ఉందనే చర్చ జనాల్లో మొదలైంది. ప్రకాశం బ్యారేజీకి 10 లక్షల క్యూసెక్కులకుపైగా వరద వస్తుండడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందో అన్న చర్చ జరుగుతోంది. కరకట్టపై ఉన్న నిర్మాణాలు మునిగిపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కరకరట్ట తెగితే విజయవాడ మొత్తం తుడిచి పెట్టుకుపోతుందని ఆందోళన చెందుతున్నారు.

# బుకింగ్ తో బుక్కయ్యారు...

**గుంటూరు :** ఎంత కరుడు కట్టిన నేరస్తుడైనా ఎక్కడో చిన్న తప్పు చేస్తారనే పోలీసు నీతిని పాటించారో ఏమో.. ముగ్గురు ఐపీఎస్‌లు కూడా వెనకాముందు ఆలోచించకుండా? ఆవేశపడి అడ్డంగా బుక్కైపోయారా? అనే చర్చ జరుగుతోంది. వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ కేసులో పోలీసులకు చిక్కిన ఆధారాలు ముగ్గురు ఐపీఎస్ అధికారులు తప్పు చేశారనే బలమైన సాక్ష్యాలుగా చెబుతున్నారు. దీంతో ఆ ముగ్గురిపై చర్యలకు డీజీపీ నివేదిక ఇచ్చిన వెంటనే ప్రభుత్వం ఆగమేఘాలపై సస్పెన్షన్ వేటు వేసింది. నిజానికి ఏపీలో కొందరు ఐపీఎస్‌లపై వేటు చంద్రబాబు ప్రభుత్వం టార్గెట్‌గా ప్రచారం ఉంది. కానీ, ఏ తప్పు చేయకుండా ఎవరిపై చర్యలు తీసుకుంటారు?? అందుకే అధికారుల తప్పులపై ఆధారాలు లభించేవరకు వేచి చూస్తున్నారని అంటున్నారు. తగిన సాక్ష్యాధారాలు లభించగానే చర్యలు తీసుకుంటున్నట్లు ముగ్గురు ఐపీఎస్ అధికారుల సస్పెన్షన్ ద్వారా స్పష్టమవుతోందని అంటున్నారుగత ప్రభుత్వంలో కొందరు అధికారులు తమ పరిధులు దాటి వ్యవహరించారని, అలాంటివారిపై చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి వేచి చూస్తోంది. ఇలా సుమారు 24 మంది ఐపీఎస్‌లకు పోస్టింగ్‌లు లేకుండా వెయిటింగ్‌లో పెట్టగా, వీరిలో 16 మంది రోజూ డీజీపీ ఆఫీసుకు వచ్చి హాజరు వేయించుకోవాలని మెమో జారీ చేసింది. అంటే ఈ 16 మందిపై ప్రభుత్వం గుర్రుగా ఉన్నట్లేనని చెబుతున్నారు. ఐతే ఇప్పుడు ఆ 16 మందిలో ముగ్గురిపై తాజాగా వేటు పడింది. ముగ్గురు ఐపీఎస్‌లపై ముంబై నటి కాదంబరి జెత్వానీ ఫిర్యాదే ప్రభుత్వానికి ఆయుధంగా మారిందని చెబుతున్నారు. సహజంగా ఏ పార్టీ అధికారంలో ఉన్నా, తమకు ఫేవర్‌గా నడుచుకోవాలని ఉద్యోగులకు సూచిస్తుంది. కానీ, అధికారులు రూల్స్ ప్రకారమే నడుచుకుంటూ ప్రభుత్వాధినేతలు చెప్పే పనులను రిస్క్ లేకుండా చేస్తుంటారు.



కాదంబరి జెత్వానీ కేసులో కూడా ఇదేవిధంగా ముందస్తుగా ప్రభుత్వ పెద్దలు సూచనల ప్రకారమే నడుచుకున్నారని అనుకున్నా? ఐపీఎస్‌లుగా తమ సుదీర్ఘ అనుభవాన్ని ఎలా విస్మరించారనే ప్రశ్న తలెత్తుతోంది. ఎఫ్ఐఆర్ కన్నా ముందే ఫ్లైట్ టికెట్లు బుక్ చేయడం, ముంబై విమానం ఎక్కేందుకు కేవలం అర గంట ముందు ఎఫ్ఐఆర్ నమోదు చేయడంపై ఐపీఎస్లు ఎక్కడా జాగ్రత్త పడలేదనే విషయాన్ని బయటపెడుతోంది. ఈ మిస్టేక్సే వారు అడ్డంగా దొరికిపోయేలా చేసిందంటున్నారు. ఎన్నికల తర్వాత పరిస్థితులు తారుమారైతే తమ పరిస్థితి ఏమవుతుందనే కనీస ఆలోచన లేకుండా ఐపీఎస్‌లు వన్‌వే ట్రాఫిక్‌లో వెళ్లినట్లు? ఒకే కోణంలో ఆలోచించి ముందు వెళ్లడమే విస్తుగొలుపుతోందంటున్నారు. చంద్రబాబు ప్రభుత్వానికి వైసీపీ హయాంలోని గత ప్రభుత్వానికి ఈ కేసుతో ఒక స్పష్టమైన తేడా చెబుతున్నారు పరిశీలకులు. వైసీపీ ప్రభుత్వంలో అంతకుముందు ప్రభుత్వం తీసుకున్న పలు నిర్ణయాలపై సమీక్షకు ప్రయత్నించారు. చంద్రబాబుతోసహా టీడీపీలోని కీలక నేతలపై కేసులు నమోదు చేసి జైలుకు పంపించారు. కానీ, ఆయా కేసుల్లో అరెస్టైన నేతలు తప్పు చేసినట్లుగా ఆధారాలు చూపించలేకపోయారనే ప్రచారం ఉంది. చంద్రబాబు కేసులో తగిన ఆధారాలు సేకరించకుండానే అరెస్టు చేశారనే విమర్శలు ఉన్నాయి. ఇక అచ్చెన్నాయుడిని అరెస్టు చేశాక సాక్ష్యాలు లేవని ఏకంగా కోర్టుకి నివేదించినట్లు గుర్తు చేస్తున్నారు. కానీ, ఇప్పుడు ప్రభుత్వం ఒక పథకం ప్రకారం ముందుకు వెళుతోందని అనిపిస్తోంది. అధికారులైనా, నేతలపైన అయినా కేసులు నమోదు చేసినా, సస్పెన్షన్ వంటి చర్యలు తీసుకున్నా, వారు ఎక్కడా ప్రశ్నించలేని పరిస్థితిని తీసుకువస్తోంది. ఒక వేళ ఎవరైనా కోర్టుకు వెళ్లిన తగిన సాక్ష్యాధారాలు చూపిస్తే ప్రభుత్వ వాదనే నెగ్గేలా జాగ్రత్తలు తీసుకుంటోందని చెబుతున్నారు. టీడీపీ కార్యాలయాలు, చంద్రబాబు నివాసంపై దాడి కేసులో ఇప్పటికే వైసీపీ నేతలు కోర్టులు, పోలీసుస్టేషన్ల చుట్టూ తిరుగుతుండగా, ఇసుక కుంభకోణంలో ఆ శాఖ డైరెక్టర్గా పనిచేసిన వెంకటరెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. ఇక ఆయనపై ఏసీబీ కేసు నమోదు చేయగా, అరెస్టు భయంతో వెంకటరెడ్డి విదేశాలకు వెళ్లిపోయారంటున్నారు. ఇదేవిధంగా బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి కూడా అరెస్టు ముప్పును ఎదుర్కొంటున్నారు. లిక్కర్ కేసులో ఆయన చుట్టూ ఉచ్చు బిగించిన ప్రభుత్వం?. ఈ కేసులో వైసీపీ ముఖ్య నేతల పాత్రపై కూపీ లాగుతోంది. ఇలా కూటమి ప్రభుత్వం టార్గెట్‌తో గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన అధికారులు దోషులవుతుంటే? సూత్రదారులైన వైసీపీ నేతలు కూడా త్వరలో అరెస్టు అయ్యే అవకాశాలు ఉన్నాయంటున్నారు. దీంతో ఏపీ రాజకీయం ఇప్పట్లో చల్లారే పరిస్థితి కనిపించడం లేదంటున్నారు.

## అది చంద్రబాబుకే సాధ్యమయింది

విజయవాడలో భారీ వరదలు వచ్చాక పది రోజుల్లోనే మళ్లీ సాధారణ స్థితికి తీసుకురావడం ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమయిందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఇది తాను మాత్రమే చెప్పడం లేదని... వరదల వల్ల ఇబ్బంది పడిన ఏ ఒక్కరిని అడిగినా చెపుతారని అన్నారు. సీఎం హోదాలో ఉండి కూడా ఒక సామాన్యుడిలా ఇంటింటికీ వెళ్లి అందరినీ కలిసి వారిలో భరోసాను కల్పించారని చెప్పారు. 74 ఏళ్ల వయసులో కూడా కష్టపడే మనస్తత్వం ఉన్న చంద్రబాబు సీఎంగా దొరకడం ఏపీ ప్రజలు చేసుకున్న అదృష్టమని అన్నారు. రాష్ట్రం కోసం చంద్రబాబు ఇంతగా కష్టపడుతుంటే... వైసీపీ రాజకీయాలు చేస్తోందని రామ్మోహన్ నాయుడు విమర్శించారు. వాళ్లు ఏం చేసినా ప్రజలు పట్టించుకోవడం లేదని.. అందుకే సహించలేకపోతున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు పద్ధతి మార్చుకోవాలని... లేకపోతే వచ్చే ఎన్నికల్లో ఆ 11 సీట్లు కూడా రావని అన్నారు. విపత్తులు సంభవించినప్పుడు రాజకీయ పార్టీలు రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పని చేయాలని చెప్పారు.

## ఫేక్ జగన్ నువ్వు మారవు...

-మొదటిపేజీ తరువాయి

అది తిరుమల వీడియో కాదని, విజయవాడ వీడియో అని స్పష్టం చేశారు. నేపథ్యంలో, మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఫేక్ జగన్ నువ్వు మారవు... నీ ఫేక్ మూకలు అస్సలు మారరు అంటూ ధ్వజమెత్తారు. "ఫేక్ చేసీ చేసీ 151 నుంచి 11కి వచ్చావు... మంత్రి సంధ్యారాణి విజయవాడ నివాసంలో జరిగిన పుట్టినరోజు వేడుకలు తిరుమలలో జరిపినట్టు ఫేక్ ప్రచారం చేస్తున్నావు... శ్రీవారితో పెట్టుకోవద్దు... ఏడుకొండలపై నీ విష రాజకీయాలు వాడొద్దు... ఒక్క సీటు కూడా లేకుండా పోతావ్" అని లోకేశ్ ఘాటుగా హెచ్చరించారు.

## ప్రతి ఇంటికి రూ.25 వేలు ఆర్థికసాయం

-మొదటిపేజీ తరువాయి

ఫిషింగ్ ఫామ్ డీసిల్టేషన్, రెస్టిరేషన్ కు రూ.15 వేలు ఇస్తున్నామని చెప్పారు. పశువులకు రూ.50 వేలు, ఎద్దులకు రూ.40 వేలు, దూడలకు రూ.25 వేలు, గొర్రెలకు రూ.7,500, కోళ్లకు రూ.100, షెడ్డు ధ్వంసమైతే రూ.5 వేలు, ఒక హెక్టార్ వరికి రూ.25 వేలు, ఎకరాలకు రూ.10 వేలు, హెక్టార్ పత్తికి రూ.25 వేలు, వేరుశనగకు రూ.25 వేలు, హెక్టార్ చెరకు పంటకు రూ.25 వేలు, హెక్టార్ పొగాకుకు రూ.15 వేలు, హెక్టార్ మొక్కజొన్నకు రూ.15 వేలు, హెక్టార్ రాగులు పంటకు రూ.15 వేలు ఇవ్వనున్నట్టు వెల్లడించారు. హెక్టార్ సోయాబీన్, పొద్దుతిరుగుడు పంటలకు రూ.15 వేలు... కొర్రలు, సామలు, జనపనార పంటలకు రూ.15 వేలు... పసుపు, అరటికి రూ.35 వేలు, కూరగాయలకు రూ.25 వేలు, మిరపకు రూ.35 వేలు, బొప్పాయికి రూ.25 వేలు, టమాటాకు రూ.25 వేలు, జామకు రూ.35 వేలు, పూలకు రూ.25 వేలు, ఉల్లిపాయ రూ.25 వేలు, నిమ్మ తోటలకు రూ.35 వేలు, మామిడికి రూ.35 వేలు, కాఫీకి రూ.35 వేలు, పుచ్చరైతులకు రూ.25 వేలు, నర్సరీకి రూ.25 వేలు, దానిమ్మకు రూ.35 వేలు, సపోటాకు రూ.35 వేలు, డ్రాగన్ ఫ్రూట్ కు రూ.35 వేలు, పామాయిల్ చెట్టుకు రూ.1500, సెరీకల్చర్ కు రూ.25 వేలు, కొబ్బరి చెట్టుకు రూ.1500 ఇస్తామని సీఎం చంద్రబాబు వివరించారు. ఇక, 175 సచివాలయాల పరిధిలో గ్రౌండ్ ఫ్లోర్ లో ఉండేవారికి రూ.50 వేలు... మొదటి అంతస్తు, ఆపైన ఉండేవారికి రూ.25 వేలు సాయం ఇస్తామని చెప్పారు.

## ఆధారాలతోనే ఐపీఎస్‌ల సస్పెండ్

-మొదటిపేజీ తరువాయి

దెబ్బతీసేందుకు కుట్ర పన్నిన వారిని గుర్తించే పనిలో ఉన్నామని వెల్లడించారు. వైసీపీ మాఫియాలను ఎన్డీయే ప్రభుత్వం అడ్డుగా ఉండడంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలనే, ఏపీ ప్రజలపై పగబట్టి వారి జీవితాలతో ఆడుకోవడానికి బోట్లను వదిలారని ఆరోపించారు. ప్రకాశం బ్యారేజ్ ను భారీ బోట్లు ఢీకొనడంపై అనిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక్కో బోట్ బరువు 40 టన్నులు ఉంటుందని తొలుత అనుకున్నామని... కానీ, 80 టన్నుల బరువు ఉన్నాయని చెప్పారు. ఆ బోట్లు వైసీపీ నేతల అనుచరులవేనని అన్నారు. 3 భారీ బోట్లను ఇనుప తాళ్లతో కట్టేశారని చెప్పారు. బోట్లు వాటంతట అవే కొట్టుకురావా అని కొందరు అంటున్నారని... అట్లా ఎలా వస్తాయని అనిత ప్రశ్నించారు. ఈ దుర్మార్గానికి పాల్పడిన వారు టెర్రరిస్టుల కంటే డేంజరస్ అని చెప్పారు. బోట్లు ఢీకొనడంతో కేవలం కౌంటర్ వెయిట్ మాత్రమే విరిగిపోయిందని... బోట్లు పిల్లర్లను తగిలి ఉంటే పెను ప్రమాదం జరిగి ఉండేదని అన్నారు. వైసీపీ నీచ రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు.

## బెజవాడలో పన్నుల కోసం ఒత్తిడి

**విజయవాడ :** విజయవాడ నగరాన్ని వరదలు ముంచెత్తి నగరంలోని 32 డివిజనల్లో లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులుగా మారారు. పది రోజుల పాటు వరద ముంపులో చిక్కుకున్న ప్రజలు ఇప్పుడిప్పుడే ఇళ్లకు చేరుకుంటున్నారు. ఈ క్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ ఆదివారం జారీ చేసిన ప్రకటనతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం అవుతోంది. వరద బాధితులపై ఏమాత్రం సానుభూతి లేకుండా సెప్టెంబర్ 30వ తేదీలోగా పన్ను బకాయిలు చెల్లించాలని హెచ్చరికలు జారీ చేయడంపై ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ఆగ్రహం వ్యక్తం అవుతోంది. విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని ఆస్తి పన్ను బకాయిదారులంతా తమ తమ ఆస్తి పన్ను, మంచి నీటి కుళాయి చార్జీలు, డ్రైనేజి చార్జీలు, వాటర్ మీటర్ చార్జీలు, ఖాళీ స్థలముల పన్నులను మొదటి అర్ధ సంవత్సరానికి సెప్టెంబర్ 30వ తేదీలోగా చెల్లించాలని ఆదివారం నగర పాలక సంస్థ ప్రకటించింది. 30వ తేదీలోపు పన్ను చెల్లించకపోతే జరిమానాలు ఉంటాయని, నగరంలోని 3 సర్కిల్ కార్యాలయాల్లో , విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో పన్నులు చెల్లించాని పేర్కొన్నారు. విజయవాడ నగరంలో వరద ముంపుకు గురైన ప్రాంతాల్లో లక్షలాది మంది కట్టుబట్టలతో మిగిలారు. ఒక అంతస్తులోపు ఉన్న భవనాలు, రేకుల షెడ్లు, పెంకుటిళ్లలో ఉంటున్న వారికి కట్టుబట్టలు మినహా ఏమి మిగల్లేదు. సెప్టెంబర్ 1వ తేదీ తెల్లవారుజామున నిద్రలో ఉండగా వరద ముంచెత్తడం ప్రాణాలు కాపాడుకునే క్రమంలో ఎవరికి ఏమి మిగలకుండా పోయింది. ఈ క్రమంలో నగర పాలక సంస్థ పన్ను బకాయిల కోసం ప్రకటనలు ఇవ్వడం వరద బాధితుల్లో ఆగ్రహానికి కారణమైంది. వరద బాధితులకు ఇంటి పన్ను రద్దు చేయకపోగా, 15 రోజుల్లో చెల్లించకపోతే పెనాల్టీ పడుతుందని హెచ్చరిస్తూ ప్రకటనలు విడుదల చేయడంపై రాజకీయ పార్టీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. విజయవాడ నగరంలో 32 డివిజన్లలో దాదాపు 2,70,000 కుటుంబాలకు పైగా వరద ముంపుకు గురయ్యారు. వీరిలో కనీసం లక్షన్నర కుటుంబాలు దారిద్ర్య రేఖకు దిగువన ఉండే అల్పాదాయ వర్గాలకు చెందిన వారే ఉంటారు. దాదాపు 8 లక్షల మంది జనాభా వరదల్లో నీట మునిగి సర్వస్వం కోల్పోయారు. ఉపాధి లేక, వస్తువులు, వాహనాలు పాడైపోయి దుర్బర పరిస్థితులలో వేలాదిమంది చిక్కుకున్నారు. వేతన జీవులు మినహా అసంఘటిత రంగంలో ఉపాధి పొందే వారి పరిస్థితి ఘోరంగా ఉంది. వరద ముప్పును హెచ్చరించడంలో విఫలమైన విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ యంత్రాంగం పన్ను వసూళ్ల విషయంలో మాత్రం ప్రకటనలివ్వడంపై వరద బాధితుల్లో ఆగ్రహం వ్యక్తం అవుతోంది. విజయవాడలో వరద నష్టం తీవ్రత పెరగడానికి ప్రజలను ఏమాత్రం అప్రమత్తం చేయని వ్యవస్థల వైఫల్యమే ఎక్కువగా ఉంది. బాధితులను ఆదుకోవాల్సిన సమయంలో పన్నులు చెల్లించకపోతే? జరిమానాలు విధిస్తామని హెచ్చరిస్తూ ప్రకటనలు జారీ చేయడంపై వామపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. నెలాఖరులోగా పన్నులు చెల్లించకపోతే పెనాల్టీలు పడతాయని పరోక్షంగా హెచ్చరించటం బాధాకరమని, సెలవు దినాలతో సహా, రాత్రి 8 గంటల వరకు వసూళ్లు వసూలు చేస్తామని అధికారులు ప్రకటించడాన్ని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చిగురుపాటి బాబురావు తప్పు పట్టారు. బాధితులకు సేవలు అందించడంపై దృష్టి పెట్టవలసిన నగరపాలక సంస్థ పన్నుల వసూళ్లపై అత్యుత్సాహం చూపించటం సరికాదని, మున్సిపల్ శాఖ మంత్రి బాధితులను ఆదుకుంటామని ప్రకటనలు ఇస్తుంటే , పన్నుల వసూళ్లపై నగరపాలక సంస్థ ఆదేశాలు ఇవ్వటం భావ్యం కాదన్నారు.

2024- 25 సంవత్సరానికి సంబంధించి వరద బాధిత ప్రాంతాలలో ఆస్తి పన్ను, మంచినీరు, డ్రైనేజీ, ఖాళీ స్థలాల పన్ను పూర్తిగా రద్దు చేయాలని, అందుకు మున్సిపల్ శాఖ ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ నగరపాలక సంస్థకు ప్రత్యేక గ్రాంటు విడుదల చేయాలి, పన్నుల రద్దు వల్ల కోల్పోయే ఆదాయాన్ని ప్రభుత్వమే నగరపాలక సంస్థకు చెల్లించాలన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# వ్యక్తిగత, పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యకర సమాజం

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 17)
వ్యక్తిగత, పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యకర సమాజం ఆవిష్కృతమవుతుందని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. ఈ దిశగా విద్యార్థి దశ నుంచే పిల్లలకు అవగాహన కల్పించాల్సి ఉంటుందన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఒంగోలులోని కేంద్రీయ విద్యాలయంలోని విద్యార్థులకు ఆమె ఆల్బెండజోల్ మాత్రలను స్వయంగా వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఒకటి నుంచి 19 ఏళ్లలోపు వారు 5,96,751 మంది (తరువాయి 4లో...)

# ఆసుపత్రులలో పారిశుద్ధ్యం, భద్రతకి ప్రాధాన్యత ఇవ్వాలి

## కలెక్టర్ తమీమ్ ఆన్సారియా



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 17)
ఆస్పత్రులలో పారిశుధ్యము, భద్రత అత్యధిక ప్రాధాన్యమని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. జిల్లాలోని వివిధ కేటగిరీల ప్రభుత్వ ఆస్పత్రుల ఉన్నతాధికారులతో మంగళవారం ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా ఆస్పత్రుల వారీగా ఉన్న సిబ్బంది. విధుల కేటాయింపు, పారిశుద్ధ్యము, భద్రత, వివిధ పనులలో పురోగతి, హెచ్. డి. ఎస్. నిధుల లభ్యత, ఎన్.టి.ఆర్. వైద్య సేవలు లభిస్తున్న తీరు, ఎంప్యానల్మెంట్ సమస్యలు, మెడిసిన్స్- సర్జికల్స్ లభ్యత తదితర అంశాలపై ఆమె సమీక్షించారు. సాంకేతిక సమస్యలు ఏవైనా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ చెప్పారు. ఆస్పత్రులలో పారిశుద్ధ్య నిర్వహణలో లోపం లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. రోగులకు మెరుగైన 4

# ఆకలేస్తుంది సార్...!

- అన్నం సరిగా పెట్టరు
- అడిగితే తిడతారు, కొడతారు..
- టాయిలెట్లు కడిగించేది మాచేతే
- ఎండకు వానకు అల్లాడిపోతున్నాం
- ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసిన ఉలవపాడు విద్యార్థులు
- అప్పటికప్పుడు బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి
- పద్ధతి మార్చుకోకపోతే సస్పెండ్ చేయిస్తానని అధికారులకు సీరియస్ వార్నింగ్

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు సెప్టెంబర్ 17)
మండల కేంద్రమైన ఉలవపాడు ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్‌లో విద్యార్థులు ఆకలితో మాడిపోతున్న దారుణ పరిస్థితి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు దృష్టికి వచ్చింది. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొనేందుకు మంగళ వారం ఉదయం ఉలవపాడు వచ్చిన ఎమ్మెల్యేను ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు ఒక్కసారిగా చుట్టుముట్టారు. తిండి, వసతులు సరిగా లేక అల్లాడిపోతున్నామని, ఊబికి వస్తున్న కన్నీళ్లు దిగమింగుకుంటూ ఎమ్మెల్యేతో తమ బాధ చెప్పుకున్నారు. వారు చెప్పేదంతా విన్నతర్వాత, అక్కడి నుంచి ఎమ్మెల్యే గారు నేరుగా హాస్టల్‌కి వెళ్లి (తరువాయి 4లో...)



# దేశానికి ఎనర్జీ స్టోరేజ్ క్యాపిటల్‌గా ఏపీని మార్చుతాం




### సౌర, పవన విద్యుత్‌ను ప్రోత్సహిస్తున్నాం
### మూడో విడత విద్యుత్ సంస్కరణలను అమలు చేస్తున్నాం
### ప్రజలకు నిరంతరాయ విద్యుత్ ను అందించడమే ప్రభుత్వ లక్ష్యం
### రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్-2024లో పాల్గొన్న రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి

(షణ్ముఖ వెలుగు, అమరావతి, సెప్టెంబర్ 17)
విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గుజరాత్‌లోని గాంధీనగర్‌లో 'రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్-2024'లో పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులతో చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలు, మానవ వనరుల గురించి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ.. ఏపీలో పునరుత్పాదక విద్యుత్ ఆధారంగా ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్ కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్‌ను అందించడమే లక్ష్యంగా తాము పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తాము కీలక లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు తెలిపారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను అందుకునే దిశగా సౌర, (తరువాయి 4లో...)

# హర్షిణీ కళాశాలలో జూనియర్ ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

### ఘటన స్థలాన్ని పరిశీలించిన బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు పద్మావతి
### ఆత్మహత్యకు కారణాలు పరిశీలిస్తున్నట్లు పేర్కొన్న సిఐ
### లబోదిబో మంటున్న విద్యార్థిని తల్లిదండ్రులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 17)
వర్ది ముక్కల ధనలక్ష్మి కుమార్తె జూనియర్ ఇంటర్ విద్యార్థిని వర్ది ముక్కల భావన ఆత్మహత్య చేసుకుంది. ఒంగోలులోని మంగమూరు రోడ్డులోని హర్షిణి జూనియర్ ఇంటర్ కళాశాల ఆరవ అంతస్తు పైన ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పపడినట్టు పోలీసులు చెప్తున్నారు. జరుగుమల్లి మండలం పచ్చవ గ్రామానికి చెందిన భావన మూడు రోజుల సెలవులు అనంతరం ఈనెల 16వ తేదీ ఉదయం ఇంటి వద్ద నుండి బయలుదేరి (తరువాయి 4లో...)



# ఆసుపత్రులలో పారిశుద్ధ్యం, భద్రతకి ప్రాధాన్యత ఇవ్వాలి



వైద్యం అందించడంతో పాటు వైద్యులకు రక్షణ విషయంలోనూ, మహిళా ఉద్యోగులు లైంగిక వేధింపులకు గురి కాకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆమె స్పష్టం చేశారు. ప్రతి 15 రోజులకు ఒకసారి వైద్య శాఖ పై సమీక్ష నిర్వహిస్తానని ఆమె స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డి.ఎం. హెచ్.ఓ సురేష్ కుమార్, డి.సి.హెచ్.ఎస్. శేషకుమార్, రిమ్స్ సూపరింటెండెంట్ దుర్గాదేవి, ఎన్.టి.ఆర్.వైద్య సేవ డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ హేమంత్, డి.ఐ.ఓ. పద్మజ, ఆర్.బి.ఎస్.కే. కో ఆర్డినేటర్ భగీరథీ, డి.పి.ఎం.ఓ. వాణిశ్రీ, అన్ని కమ్యూనిటీ, ఏరియా, జిల్లా ఆస్పత్రుల సూపరింటెండెంట్లు, ఏ.పి.ఎం.ఎస్. ఐ.డి.సి. అధికారులు పాల్గొన్నారు.

### పోషకాహార లోపం పై ప్రత్యేక దృష్టి

అంగన్వాడీ కేంద్రాలలోని పిల్లలెవరూ తీవ్ర పోషకాహార లోపంతో బాధపడకూడదని జిల్లా కలెక్టర్ శ్రీమతి.ఏ. తమీమ్ అన్సారియా అన్నారు. ఇలాంటి వారిని గుర్తించి, వయసుకు తగిరినట్టుగా ఎత్తు, బరువు ఉండేలా తగిన ఆహారం అందించాలన్నారు. ఐ.సి.డి.ఎస్. అధికారులతో మంగళవారం ఆమె ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారుల ఎత్తు, బరువును లెక్కించడంలో అవసరమైతే అంగన్వాడీ వర్కర్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఉద్దేశపూర్వకంగా విధులలో నిర్లక్ష్యం సహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పర్యవేక్షణా లోపం ఉంటే సి.డి.పి.ఓ.లపై చర్యలు తీసుకుంటామన్నారు. చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు, ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం కచ్చితంగా అందేలా పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఐ.సి.డి.ఎస్. పి.డి. మాధురి, సి.డి.పి.ఓ.లు పాల్గొన్నారు.

# దేశానికి ఎనర్జీ స్టోరేజ్ క్యాపిటల్‌గా ఏపీని మార్చుతాం




పవన విద్యుత్ ప్రాజెక్టులను ఆంధ్రప్రదేశ్ లో ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. దీనితో పాటు విద్యుత్ స్టోరేజి సాంకేతికత కూడా వినియోగిస్తామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 3.0 సంస్కరణలను అమలు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా విద్యుత్ స్టోరేజి విధానంపై ప్రధానంగా దృష్టి పెట్టామని చెప్పారు. విద్యుత్ స్టోరేజికి ఆంధ్రప్రదేశ్ ను కేరాఫ్ అడ్రెస్ గా నిలిపే లక్ష్యంతో తాము పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ను ఎనర్జీ క్యాపిటల్‌గా గుర్తింపు తీసుకొస్తామన్నారు. దీనికోసం పెద్ద ఎత్తున బ్యాటరీ స్టోరేజి విధానం, పంప్డ్ హైడ్రో స్టోరేజి, ఇతర అభివృద్ధి చెందిన విద్యుత్ స్టోరేజి సాంకేతికతను వినియోగిస్తామని చెప్పారు. రూఫ్‌టాప్ సోలార్, డీ- సెంట్రలైజ్డ్ మైక్రో గ్రిడ్ల ఏర్పాటుతో విద్యుత్ ఉత్పత్తిని ప్రజలకు మరింత చేరువ చేసి, క్షేత్రస్థాయిలో ఇంధన భద్రత పెంచుతామని వివరించారు.

## వరద బాధితులు సహాయార్థం (పి.యస్.ఆర్) రూ.1,11,111 విరాళం



(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, సెప్టెంబర్ 17)

ఒంగోలులోనీ సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్‌ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి విజయవాడ వరద బాధితులకు సహాయంగా మద్దిపాడు మండలం టీడీపి నాయకులు పెదకొత్తపల్లి గ్రామ వాస్తవులు పోతినేని శ్రీనివాసరావు (పి.యస్. ఆర్) రూ.1,11,111ల చెక్కును అందజేశారు. అనంతరం పి.యస్.ఆర్ మాట్లాడుతూ వర్షాలు కారణంగా విజయవాడలో ఇళ్లల్లోకి నీరు చేరి వాళ్లు ఇంట్లో ఉండలేని పరిస్థితిలో, ప్రాణాలను గుప్పేట్ లో పెట్టుకొని ఆస్తులు కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి నావంతు సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్ అభినందనలు తెలిపారు.

# ఆకలేస్తుంది సార్...!



అణువణువు పరిశీలించారు. హాస్టల్‌లో చాలా రూములకు, టాయిలెట్లకు తలుపులు, కిటికీలు లేవు. వంట చేసే దగ్గర, టాయిలెట్లు మొత్తం కంపు కొడుతున్నాయి. హాస్టల్ భవనం స్లాబు పెచ్చులు ఊడిపోయి శిథిలావస్థలో కనిపించింది. తమకు తిండి సరిగా పెట్టడం లేదని, ఉడికి ఉడకని అన్నం, నీళ్లచారు, పచ్చడితో సరిపెడుతున్నారని విద్యార్థులు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. హాస్టల్ చుట్టూ గడ్డి పీకించడం, టాయిలెట్లు కడిగించడం, ఇంకా అనేక పనులు తమ చేత చేయిస్తున్నారని చెప్పారు. ఈమధ్య అసలు టాయిలెట్లకే వెళ్ళనీయడంలేదని, కాలకృత్యాల కోసం బయటికి వెళుతున్నామని తెలిపారు. కందుకూరు ఎస్సీ హాస్టల్ వార్డెన్ ఇక్కడ ఇన్చార్జిగా పనిచేస్తూ అప్పుడప్పుడు మాత్రమే వచ్చి పోతుంటారని విద్యార్థులు ఎమ్మెల్యేతో చెప్పారు. ఇక్కడ ఉండే వాచ్ మెన్, ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తూ తమను తిడుతూ కొడుతున్నారని విద్యార్థులు వాపోయారు. ఇంకా తాము పడుతున్న కష్టాలన్నీ చెప్పుకొచ్చారు. నేను సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. ఒక్కొక్క విద్యార్థి చెబుతున్న బాధలన్నీ ఓపిగ్గా విన్న ఎమ్మెల్యే... వాచ్ మెన్ ను పిలిచి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. పిల్లలకు సరిగా ఎందుకు అన్నం పెట్టడం లేదు? వారి చేత ఎందుకు పనులు చేయిస్తున్నారు? తల్లిదండ్రులు మీ మీద నమ్మకంతో పిల్లల్ని వదిలేసి వెళితే, ఇలాగేనా చూసుకునేది? మీ పిల్లలు అయితే ఇలాగే చేస్తారా? ఏం తమాషాగా ఉందా? పై అధికారులకు ఫిర్యాదు చేసి మిమ్మల్ని సస్పెండ్ చేయిస్తా? ఇకనైనా పద్ధతి మార్చుకోండి, ఇంకోసారి పిల్లలను ఇబ్బంది పెట్టినట్లు తెలిస్తే ఊరుకునేది లేదు, చర్యలు తీవ్రంగా ఉంటాయి అంటూ ఎమ్మెల్యే హెచ్చరించారు. హాస్టల్ వార్డెన్ వెంటనే తనను వచ్చి కలవాలని ఆదేశించారు. హాస్టల్ ను ఎందుకు తనిఖీలు చేయడం లేదని మండల స్థాయి అధికారులను గట్టిగా ప్రశ్నించారు. హాస్టల్ వ్యవహారం త్వరలోనే గాడిలో పడేలా గట్టి చర్యలు తీసుకుంటానని విద్యార్థులతో ఎమ్మెల్యే చెప్పారు. మీకు ఎలాంటి సమస్య వచ్చినా తనకు ఫోన్ ద్వారా గాని, మెసేజ్ గాని చేస్తే వెంటనే స్పందిస్తానంటూ తన సెల్ నెంబర్ పిల్లలకు ఇచ్చారు. త్వరలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, హాస్టల్ కు నూతన భవనం నిర్మించేలా చేస్తానన్నారు. సమస్యలు వినడం, ప్రేమగా మాట్లాడడం, ధైర్యం చెప్పి భరోసా ఇవ్వడంతో... థాంక్స్ ఎమ్మెల్యే సార్ అంటూ పిల్లలు సంతోషం వ్యక్తం చేశారు.

# వ్యక్తిగత, పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యకర సమాజం



ఉన్నారని చెప్పారు. వీరికి 2849 అంగన్వాడీలు, 2718 పాఠశాలలు, 233 కళాశాలలు, 95 ఇతర వృత్తి విద్య సంస్థలలో 1694 ఆశాలు, 894 ఏ.ఎన్.ఎం.ల ద్వారా ఆల్బెండజోల్ మాత్రలను మంగళవారం ఇచ్చేలా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలోని 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 18 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఎనిమిది సామాజిక ఆరోగ్య కేంద్రాలు, రెండు ఏరియా ఆసుపత్రులు, రెండు జిల్లా ఆసుపత్రుల్లోనూ ఈ మాత్రలను అందుబాటులో ఉంచామన్నారు. మంగళవారం మాత్రలు వేసుకోలేని వారు ఉంటే ఈనెల 25వ తేదీన కచ్చితంగా మాత్రలు వేసేలా మాప్ - అప్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలోని పిల్లలు, టీనేజ్ వారందరికీ కచ్చితంగా ఆల్బెండజోల్ అందేలా కార్యచరణ రూపొందించమని కలెక్టర్ స్పష్టం చేశారు. నులిపురుగుల బారిన పడిన వారిలో ఆకలి మందగించి రక్తహీనత వస్తుందని, ఫలితంగా నీరసంగా ఉండి చదువు పైనా, ఇతర ఏ పని పైనా ఏకాగ్రత పెట్టలేరని ఆమె తెలిపారు. అందుకే ఆల్బెండజోల్ మాత్రలు వేయడంతో పాటు వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పైనా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సురేష్ కుమార్, ఆర్.బి.ఎస్.కె. నోడల్ ఆఫీసర్ డాక్టర్ భగీరథి, డి.ఐ.ఓ. డాక్టర్ పద్మజ, డి.పి.ఎం.వో వాణిశ్రీ, ఒంగోలు కమిషనర్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ మనీష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## హర్షిణీ కళాశాలలో

# జూనియర్ ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



మధ్యాహ్నానికి కళాశాలకు చేరుకుంది. మంగళవారం వేకువ జామున మూడు గంటల 45 నిమిషాల సమయంలో కళాశాల ఆరు అంతస్తు పైకి చేరుకున్న భావన ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డట్టు పోలీసులు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి ఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ విద్యార్థిని ఆత్మహత్యపై అనుమానాలు ఉన్నాయన్నారు. విద్యార్థిని చనిపోయినప్పుడు ఆమె ఒంటిపై యూనిఫాం దుస్తులు ఉన్నాయన్నారు. ట్రిబుల్ ఐటీలో సీటు రాలేదని మనస్థాపనతో ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. విద్యార్థిని యొక్క పుస్తకాలు బ్యాగ్‌ను సీజ్ చేశామన్నారు. కేర్ టేకర్ ఏం చేస్తున్నారో పరిశీలిస్తామన్నారు. అలాగే సిసి ఫుటేజ్ కూడా పరిశీలిస్తామన్నారు. కళాశాలకు ఎన్ని అంతస్థులకు పర్మిషన్ ఉందో వివరాలు తెలుసుకుంటామన్నారు. పదో తరగతిలో 545 మార్కులు సాధించిన భావన మానసికంగా ఒత్తిడికి గురైనట్లు గుర్తించామన్నారు . ప్రతి కళాశాలలో సైకిల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.వన్ టౌన్ సిఐ నాగరాజు మాట్లాడుతూ తమకు విషయం తెలిసిన వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నామన్నారు. ఘటన కారణాలను దర్యాప్తు చేస్తున్నామన్నారు.కళాశాల యాజమాన్యం తమకు పూర్తిగా సహకరిస్తున్నారన్నారు. కేర్ టేకర్ ఘటనను చూసి అస్వస్థ తకు గురయ్యాను అన్నారు. ఎఫ్ఐఆర్ నమోదుచేసి దర్యాప్తు ముమ్మరం చేశామన్నారు. కార్యక్రమంలో తాలూకా సిఐ అజయ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాలు, దళిత సంఘాలు నాయకులు దళిత హక్కుల పరిరక్షణ సమితి నాయకులు నీలం నాగేంద్ర, సుజన్ మాదిగ, కళాశాల వద్దకు చేరి, విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.





# గ్రంథాలయంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 17)

మండల కేంద్రమైన ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో మంగళవారం చేతి వృత్తుల వారి ఆరాధ్యదైవం విశ్వకర్మ జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సెయింట్ పీటర్స్ స్కూల్ విద్యార్థులు మొత్తం 14 మంది పాల్గొన్నారు. విద్యార్థులను పంపి సహకరించిన స్కూల్ యాజమాన్యం దాసరి రత్నకుమార్ మరియు డేవిడ్‌కు గ్రంధపాలకుడు డి.కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నగరంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలి

### అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం మానాలి

### సిపిఎం డిమాండ్







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 17)

సిపిఎం ఒంగోలు నగర కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శుల సమావేశం ఒంగోలు సుందరయ్య భవన్లో పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు దామా శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పార్టీ నగర కార్యదర్శి జి రమేష్ మాట్లాడుతూ నగరంలో ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలని అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య ప్రకటనల యుద్ధం మానాలని గత పదేళ్ల నుంచి పేదలకు ఇల్లు ఇవ్వటంలో రెండు పార్టీలు విఫలం చెందాయన్నారు. ఇప్పటికైనా టిడ్కో లబ్ధిదారులకు ఇల్లు కేటాయించాలని అగ్రహారం వద్ద ఇచ్చిన పట్టాలకు పొజిషన్ చూపించాలని కోరారు. అవినీతి పేరుతో వాయిదా వేయకుండా ఎంక్వైరీల పేరుతో అర్హులను తొలగించకుండా చూడాలని కోరారు. నగరపాలక సంస్థను అధికార పార్టీ కైవసం చేసుకుని కౌన్సిల్ సమావేశం జరిపారు. ప్రజల సమస్య పరిష్కారానికి కౌన్సిల్ అధికార పార్టీ కృషి చేయాలన్నారు. నగరంలో మంచినీటి సమస్య దోమల సమస్య మురికి సమస్య, సదుపాయాలు కలిగించడంలో విఫలం కావడం ఉన్నవే .వీటి పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు .కొత్త ప్రభుత్వం ఏర్పడి 3 నెలలు అయినా ప్రజా సమస్యలు పట్టించుకోలేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిధులు తేవడం అధికార యంత్రాన్ని కదిలించడం కౌన్సిల్ పని చేయించడం చేయాలని కోరారు.ఈ సమావేశంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు చీకటి శ్రీనివాసులు, తంచి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## హర్షిణి కాలేజీ విద్యార్థిని ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరపాలి

### ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా కమిటీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 17)

ఒంగోలులోని మంగమూరు రోడ్డు వద్ద నిర్వహిస్తున్న శ్రీహర్షిని జూనియర్ కాలేజీ బాలికల క్యాంపస్ నందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న వత్తిముక్కల భావన పచ్చవ గ్రామం, జరుగుమల్లి మండలం, ప్రకాశం జిల్లా వాస్తవ్యురాలు. సెప్టెంబర్ 16వ తేదీ మధ్యాహ్నం ఇంటి నుంచి హాస్టల్‌కు వచ్చింది. 17వ తేదీ (ఈ రోజు) ఉదయం 5గంటలకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకుని చనిపోయిన విద్యార్థినికి నివాళి అర్పిస్తున్నామన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ విద్యార్థిని ఆత్మహత్య చేసుకొని చనిపోవడం బాధాకరం, దీనికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను తెలపాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

**సిడిపిఓ అరుణ**



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 17)**
మండల కేంద్రమైన ఉలవపాడు ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఎన్ డి డి కార్యక్రమం లో భాగంగా ఉలవపాడు 2 , 4 అంగన్వాడీ కేంద్రాలలో మధ్యాహ్నం భోజనం తర్వాత నులిపురుగుల నివారణ మాత్రలు ఆల్ బెండజోల్ పిల్లలకు సిడిపిఓ అరుణ వేశారు. నులిపురుగుల వలన కలిగే నష్టాలు గురించి పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ అరుణ, సూపర్వైజర్ అంజమ్మ, ఎమ్ ఎల్ హెచ్ పి నగేష్, ఏఎన్ఎం సులోచన, అంగన్వాడీ కార్యకర్త కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి






**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 17)**
ప్లాంట్ ఫర్ మదర్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కుంచెపల్లి గ్రామంలో తల్లి కోసం మొక్క నాటడం కార్యక్రమం అధికారులు నిర్వహించారు. భూమి వాతావరణాన్ని సమతుల్యం చేయడం కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచి వరికుంట్ల కాంతమ్మ, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, గ్రామ పార్టీ అధ్యక్షులు పేరం గోవిందరెడ్డి, ఏపీఓ వెంకట్రావు, పంచాయతీ కార్యదర్శి నారాయణ, ఉపాధి హామీ టిఏ ఉడుముల అచ్చిరెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరేడులో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 17)**
ఉలవపాడు మండల పరిధిలోని కరేడులో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీ స్కూల్లలో పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు ఆల్బెండజోల్ మధ్యాహ్నం భోజనం తర్వాత మింగించారు. మొత్తం పిల్లలు 5433 పిల్లలకు గాను, 5357 పిల్లలకు ఈరోజు మింగించడం జరిగింది . 95% మంది పిల్లలు నియమించారు. ఈరోజు స్కూల్లకు రాని పిల్లలందరికీ సెప్టెంబర్ 25వ తేదీన మాపప్ కార్యక్రమం జరుగుతుందన్నారు. కరేడు వైద్యాధికారి తెలిపారు. పిల్లలందరికీ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. నులి పురుగులపై కలిగే నష్టాల గురించి పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కరేడు వైద్యాధికారి డాక్టర్ కే శ్రీనివాస్, డి ఎల్ డి వో పద్మజ,మరియు ఉలవపాడు ఎంపీడీవో ఎన్ విజయ, పర్యవేక్షించినారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ ఈ ఓ, పీహెచ్ఎన్, ఏ ఎన్ ఎం లు, సిహెచ్ఓలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**ఎమ్మెల్యే ఉగ్ర**
**స్వభావమే పరిశుభ్రత, ఆచారమే పరిశుభ్రత**




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 17)**
కనిగిరి నియోజకవర్గం శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి దార్శనికత,సమర్థ నాయకత్వంతో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు "స్వచ్ఛతా హి సేవ" జరిగే కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు.స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన కనిగిరి మున్సిపాలిటీ, మెప్మా,స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం నుండి బొడ్డుచావిడి,నాజ్ సెంటర్ మీదగా పామూరు బస్టాండ్ వరకు స్వభావ్ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత, స్వచ్ఛత కొరకు ఒక్క అడుగు, పరిసర పరిశుభ్రత అందరి బాధ్యత అనే నినాదాలతో నిర్వహించిన ర్యాలీని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్,కమిషనర్ డానియేల్ జోసఫ్,జెండా ఊపి ప్రారంభించారు. పామూరు బస్టాండ్ నందు మానవహారం నిర్వహించి అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో సామూహిక పరిశుభ్రత డ్రైవ్ నిర్వహించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ కనిగిరి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో పరిసరాల పరిశుభ్రత అంతే ముఖ్యమని అన్నారు.ప్రధాని మోది ప్రవేశపెట్టిన గొప్ప పథకం స్వచ్ఛభారత్ అన్నారు. మోది స్ఫూర్తితో రాష్ట్రంలో స్వచ్ఛత హి సేవ




కార్యక్రమాన్ని సిఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అమలు చేస్తున్నారని అన్నారు.పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యవంత సమాజం సాధ్యమని అన్నారు.కనిగిరి ని స్వచ్ఛత హి సేవ లో దేశంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.మున్సిపాలిటీ చైర్మన్,కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ లో భాగంగా అన్ని ప్రభుత్వ శాఖలు,మెప్మా, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.సెప్టెంబర్ 17 నుండి సెప్టెంబర్ 2 వరకు కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం ద్వారా మన పరిసరాలు పరిశుభ్రంగా,పచ్చగా, ఇంకా ఆరోగ్యంగా తీర్చిదిద్దడానికి ప్రజలందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పులి శాంతి,కౌన్సలర్ అరుణోధర్, రాచమళ్ళ శ్రీనివాసరెడ్డి, తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, షేక్ ఫిరోజ్, అరుణమ్మ,షేక్ షరీఫ్ తో పాటు టి.డి.పి





నాయకులు,బి జె పి నాయకులు కె. రమణయ్య తో పాటు, నాయకులు,శానిటేరి ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్,ఎ.ఈ కోటేశ్వరరావు,సి.ఎమ్.ఎమ్ రఘు,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, మెప్మా సిబ్బంది,సచివాలయం సిబ్బంది,ఆరోగ్య శాఖ సిబ్బంది,మున్సిపాలిటీ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 17)**
ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ వై.సి. యోగయ్య యాదవ్ ఆధ్వర్యములో ఒంగోలు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక ఒంగోలులో పాత గవర్నమెంట్ హాస్పిటల్ మాతా శిశు వైద్య సాల దగ్గర ఉన్న ఆంజనేయ స్వామి గుడిలో ప్రధాని మోడీ పేరు మీద పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాతా శిశు వైద్యశాలలో బాలింతలకు , ప్రజలకు సిబ్బందికి ఆపిల్, బత్తాయి కాయలు, మజ్జిగ పాకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్యయాదవ్ మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా దేశానికి మూడోసారి ప్రధాన మంత్రిగా దాదాపు 20 సంవత్సరాల కుపైన ఇన్ని హోదాలలో ఉన్నప్పటికీ రోజులో 24 గంటలలో 20 గంటలు దేశ సేవ లో నిమగ్నమై పని చేసే మహోన్నతమైన వ్యక్తి నరేంద్ర మోడీ అని, బిజెపి లో ఒక సామాన్య కార్యకర్త కూడా గొప్ప నాయకుడు అవుతాడని దానికి ఉదాహరణే నరేంద్ర మోడీ గారని ఒక చాయ్ అమ్ము కొనే కుటుంబము నుండి వచ్చిన మోడీ ఈ రోజు దేశానికి ప్రధాన మంత్రి కాగలిగాడు అంటే అది బిజెపి లో మాత్రమే సాధ్యమన్నారు. సూర్య,చంద్రులు ఉన్నంతవరకు గత పది సంవత్సరాల పాలనలో మోడీ తీసుకున్న విప్లవాత్మకమైన నిర్ణయాలు గుర్తుండి పోతాయని కొనియాడారు. మోడీ పరిపాలనలో పేద. బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎంతో సంతోషంగా జీవనం సాగిస్తున్నారన్నారు. బీజేపీ అధికారంలో ఉండటము మూలంగానే దేశములోని మెజారిటీ ప్రజలకు రక్షణ అన్నారు. మోడీ ప్రధానమంత్రిగా ఉండటము వలనే భారత దేశ ప్రతిష్ట ప్రపంచ దేశాలు కు తెలిచింది అని. మోడీ ప్రధాన మంత్రి గా ఉండటము వలన జరిగిన అభివృద్ధి చూసే ప్రపంచ దేశాలు భారత్ వైపు మోడీ వైపు చూస్తున్నాయని తెలుపుతూ దేశంలోని ప్రతిపక్షపార్టీలు సిద్ధాంతాలు వేరైనా గానీ ఒక్కటవ్ తున్నారూఅంటే మోడీ అంటే వాళ్ళకు ఎంత భయమో చూడండన్నారు. గత 10 సంవత్సరాల నుండి అవినీతి రహిత ప్రభుత్వాన్ని నడుపుతున్న ఏకైక నాయకుడు మోడీ గారని కొనియాడుతూ ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని, మరెన్నో జన్మ దినాలు జరుపుకోవాలని జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మి నరసింహారావు, బొద్దులూరి ఆంజనేయులు,రాయపాటి అజయ్, మాకినేని అమర సింహ, సీతారామయ్య,గుట్టం రంగ నాథ్,విజయా రావు,సత్యవతి,అరవింద,అల్లరి రామయ్య కీలారు రవి యాదవ్, మధు యాదవ్, సంజీవ్ కుమార్ యాదవ్, సురేష్, మోజీ. వీరభద్రాచారి, కాట్రగడ్డ వాసు,పెట్లూరి ప్రసాదరావు, ఉమ్మడి శెట్టి నాగేశ్వరరావు, డేగా సురేష్, తిరుమల. కొమ్ము కల్యాణ్, వెంకటరావు, ధని శెట్టి రాము తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయంలో విశ్వకర్మ జయంతి కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 17)**
జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలు నందు విశ్వం యొక్క సృష్టికర్తగా గుర్తించబడ్డ విశ్వకర్మ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపగ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి, విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉపగ్రంథపాలకురాలు మాట్లాడుతూ విశ్వాన్ని మలచిన సృష్టికర్తగా విశ్వకర్మను పూజిస్తాం. సకల కళలకు, సృజనాత్మకతకు అధినేత, మానవ మనుగడకు అవసరమైన రకరకాల వృత్తులకు ఆద్యుడు, నాగరికతకు మూలపురుషుడు అన్నారు. ప్రతి ఏడాది సూర్య భగవానుడు తన సొంత రాశి అయిన సింహ రాశిని వదిలి కన్యా రాశిలోకి ప్రవేశించే సమయంలో విశ్వకర్మ జయంతి పండుగను జరుపుకుంటారు. హస్త కళాకారుల దైవం దైవ వడ్రంగి, దేవ శిల్పిగా భావించే విశ్వకర్మ పూజలో భాగంగా హస్తకళాకారులు తమ పనిముట్లను ఆరాధిస్తారు. ఈ పవిత్రమైన రోజు వాటిని ఏ పనికి ఉపయోగించరు. తాము క్షేమంగా ఉండాలని, తమకు నిత్యం జీవనోపాధిని కల్పించి సురక్షితంగా ఉంచాలని తాము చేపట్టిన ప్రతి ప్రయత్నంలో విజయం సాధించాలని వారు విశ్వకర్మ దేవుని ప్రార్థిస్తారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కె. సంపూర్ణమ్మ, డి. సందీప్, పి. ఇమ్మానుయేలు, జి.శాంసన్, శ్రీమతి టి. కృష్ణవేణి, ఎస్.అనిల్ బాబు, వై. మృదుల్ కుమార్ పాఠకులు పాల్గొన్నారు.

# యం జగన్నాథరావు ఆదర్శప్రాయుడు

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 17)**
కనిగిరి జూనియర్ కళాశాల అధ్యాపకులు స్వర్గీయ యం.జగన్నాథరావు సంస్మరణ సభలో జిల్లా ఎస్ ఎఫ్ఐ మాజీ నాయకులు పీవీ శేషయ్య మాట్లాడారు. ఈ సంతాప సభకు అధ్యక్షులుగా జి.విద్యాసాగర్ వ్యవహరించారు. సభలో వక్తలు మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో ఉపాధ్యాయునిగా జీవితం ప్రారంభించి, అధ్యాపకునిగా బాధ్యతలు నిర్వహించి, ఎందరికో ఆదర్శప్రాయుడిగా నిలిచిన స్వర్గీయ యం జగన్నాధ రావును కొనియాడారు. మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు పివి శేషయ్య మాట్లాడుతూ అధ్యాపకునిగా జగన్నాధ రావు విద్యార్థులలో చెరగని ముద్రవేశారని,వార్డెన్గా స్టూడెంట్స్ మేనేజ్ మెంట్ హాస్టలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించి, మిగులుగా నగదు నిలువలు తేల్చి విద్యార్థులకు పంపిణీ చేశారన్నారు.తాను నమ్మిన మత విశ్వాసాలకు అనుగుణంగా నిరాడంబరంగా జీవితాన్ని గడిపారు అన్నారు. ఈ సభలో మున్సిపల్ చైర్మన్ ఎస్ ఏ గఫూర్, గోన ప్రతాప్ జి దైవ కటాక్షం, కె నాగభూషణం, జి యం విక్టర్ , స్టీవెన్, బోయాజ్,శ్యాం, అల్లుడు బాలకృష్ణ కుమార్తెలు షీబా, కేజియా, బంధుమిత్రులు సహ అధ్యాపకులు ఉపాధ్యాయులు శిష్యబృందం పాల్గొన్నారు.



# ద్వారకా నగర్ కాలనీలో నాగేంద్ర స్వామికి ఘనంగా పూజా కార్యక్రమాలు



## అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు మొక్కులు తీర్చుకుంటున్న ప్రజానీకం



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, సెప్టెంబర్ 17)

శ్రీ నాగేంద్ర స్వామికి మొక్కులు నొక్కి ఆ తర్వాత ఆ భక్తుల కోర్కెలు రోజుల వ్యవధిలోనే తీర్చి వారి సాధక బాధలు వారు కోరిన కోర్కెలు తీర్చేటటువంటి శ్రీ నాగేంద్ర స్వామి అమ్మవారి కరుణ కటాక్షాలు భక్తులకు కొంగు బంగారం లాగా నాగేంద్ర స్వామికి వారి వారి కోర్కెలు తీరిన తర్వాత ఆ ప్రదేశానికి వచ్చి వారు ఘనంగా కుటుంబ సతి సమీపంగా స్వామివారి సన్నిధానంలో పూజా కార్యక్రమాలు ఘనంగా పురోహితుడు సమక్షంలో స్వామివారికి ధూప దీప నైవేద్యంతోపాటు పూల అలంకరణ పసుపు కుంకుమలతో ఆ ప్రాంతమంతా అనగా నాగేంద్ర స్వామి ప్రాంగణంలో కోలాహారముగా పిల్లా పాపను పెద్దలతో స్త్రీ పురుషుడు తేడా లేకుండా ప్రతి ఒక్కరూ నాగేంద్ర స్వామి దగ్గరికి వచ్చి ఎవరికి తోచినంత వారు పూజా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తుండడం తీర ప్రాంత గ్రామాల ప్రజలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా నాగేంద్ర స్వామి ప్రాంగణం కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఈ ప్రదేశానికి వచ్చి వారు తమ తమ మొక్కులు తీర్చుకుంటారు. ఇది జగమెరిగిన సత్యం. అంతవరకు బాగానే ఉంది ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం శానంపూడి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ద్వారకా నగర్ కాలనీలో రోడ్డు ప్రక్కన వెలసి ఉన్న నాగేంద్ర స్వామి ప్రాంగణం ప్రతిరోజు స్వామివారికి భక్తులు విజయవంతంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం ఆ ప్రాంత ప్రజలు ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో ద్వారకా నగర్ ప్రయాణిస్తున్న కుటుంబ సభ్యులు మార్గమధ్యంలో స్వామివారి సన్నిధానం ప్రక్కన తమ కారుని ఆపుకొని వారు పిల్లాపాపలతో కుటుంబ సభ్యుల తో తమమొక్కులు తీర్చమని నాగేంద్ర స్వామి పుట్ట వద్ద వారు తమ కోరికలు స్వామివారికి భక్తి రూపంలో విన్నపించుకొని కొద్దిసేపు ఆ ప్రాంగణంలో ఉండి పిమ్మట తమ గమ్యస్థానానికి చేరుకున్నారు. శ్రీ నాగేంద్ర స్వామి పుట్ట వద్ద మొక్కుకున్న భక్తులకు వారి కోర్కెలు అతి త్వరలోనే తీయడంతో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు జిల్లా పాపలతో శానంపూడి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ద్వారకా నగర్ కాలనీలో వెలసి ఉన్న నాగేంద్ర స్వామి పుట్ట వద్దకు వచ్చి పురోహితుడు సమక్షంలో స్వామివారికి ప్రత్యేకంగా పసుపు కుంకుమలతో పూల మాలలతో ధూప దీప నైవేద్యాలతో భక్తులు నాగేంద్ర స్వామి పుట్ట వద్ద ద్వారకా నగర్ కాలనీలో మంగళవారం కులహాలుగా స్వామివారికి ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించడమే కాకుండా నాగ పడగలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయించి స్వామి వారి సన్నిధానంలో స్వామివారికి బహుకరించడం అక్కడికి వచ్చిన భక్తులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు సంతానం లేని వారికి కూడా నాగేంద్ర స్వామి పుట్ట వద్దకు వచ్చి తమ కోరికలు స్వామివారికి విన్నపించుకుంటే ఆ దంపతులకు ఖచ్చితముగా పుత్ర సంతానం కలుగుతుందని అక్కడ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పురోహితుడు భక్తులకు అర్థమయ్యే విధంగా వివరించి తెలపడం ఎంతో సంతోషంగా ఉందని నాగేంద్ర స్వామి భక్తులు ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు నాగేంద్ర స్వామికి తమ తమ విన్నపాలు విన్నపించుకున్నట్లయితే స్వామివారి కరుణ కటాక్షాలు ప్రతి ఒక్కరికి పుష్కలంగా స్వామివారి ఆశీర్వాదములు ఎల్లప్పుడూ ఉంటాయని అక్కడ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పురోహితుడు గ్రామ ప్రజలు చెప్పుకుంటున్నారు ఏది ఏమైనప్పటికీ శానంపూడిగ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ద్వారకా నగర్ కాలనీ పక్కన నాగేంద్ర స్వామి పుట్ట వద్ద మంగళవారం నాడు స్వామి వారి భక్తులు అధిక సంఖ్యలో స్త్రీ పురుషుడు తేడా లేకుండా ప్రతి ఒక్కరు వచ్చి స్వామివారికి పూజా కార్యక్రమాలు ధూప దీప నైవేద్యం తో పాటు పసుపు కుంకుమలతో పొట్ట ప్రాంగణం పసుపు కుంకుమలతో నాగేంద్ర స్వామి పుట్ట ప్రాంగణం పరిధిలో భక్తులతో ఆ ప్రాంతమంతా కోలాహాలముగా మారింది అందుకు ప్రతి ఒక్కరూ ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

---

## నవభారత నిర్మాణమే ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 17)

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవం ప్రకాశం జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తల కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బెల్లంకొండ విజయలక్ష్మి ప్రసంగిస్తూ...మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలపాలన్న సంకల్పం బూని 130 కోట్ల భారతీయుల సమగ్ర అభివృద్దే లక్ష్యంగా, పేదరికము ఆకలి చావులు, ఉగ్రవాదం, అవినీతి లేని నవభారత నిర్మాణం కోసం దీక్ష చేపట్టి అహర్నిశలు ప్రజల కోసం కృషి చేస్తున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రజలు అందరూ అండగా నిలబడాలంటూ... హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధాని మోడీజీ వివేకానందుని రూపమై,మరో శివాజీ అయి,విశ్వనాయకుడై నిలిచి, ఆత్మనిర్భర భారత్ తో సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ విధానంతో దేశ రూపురేఖలు మార్చిన గొప్ప దార్శనికులు ప్రియతమ గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారని కొనియాడారు. అనంతరం బిట్స్ కాలేజీలో పేద విద్యార్థులకు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా బిజెపి కిసాన్ మోర్చా నాయకులు శ్రీ చంద్రశేఖర్ , మాకినేని ప్రతాప్ సింహ మాట్లాడుతూ ధర్మమే తన ఊపిరిగా జీవిస్తున్న సాహసీ, దేశ హితమే తన అభిమాతంగా సాగుతున్న తపస్వి శ్రీ నరేంద్ర మోడీజీ అన్నారు. కుమారి స్రవంతి దేశభక్తి గేయాలు ఆలపించారు.స్థానిక బిజెపి నాయకులు తోట శ్రీనివాసులు, సుబ్బారావు, రమణారెడ్డి, భార్గవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

---

## విశ్వకర్మ జయంతిసెప్టెంబర్ 17న సెలవు దినంగా ప్రకటించాలి

### రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు కుందుర్తి



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, సెప్టెంబర్ 17)

ప్రతి ఏడాది సెప్టెంబర్ 17వ తేదీన నిర్వహించుకునే శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతిని ప్రభుత్వం గుర్తించి సెలవు దినంగా ప్రకటించాలని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు కుందుర్తి గురువాచారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర,జిల్లా విశ్వబ్రాహ్మణ, సంఘం ము 563/73 నాయకుల ఆదేశాల మేరకు మండల కేంద్రమైన మర్రిపూడి లో ని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో జరిగిన శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈరోజు ఎంతో పవిత్రమైన శుభదినముగా పరిగణించవచ్చునని అన్నారు. ఈ సమాజంలొ మానవుని పుట్టుక దగ్గర నుండి మరణించే వరకు అవసరాల కొరకు కావలసిన వస్తువులను సృష్టికర్త రూపకర్త శిల్పి అయినటువంటి పంచముఖ గాయత్రీ మాత విశ్వకర్మ భగవాన్ ఉద్భవించారనిచెప్పారు. ఈరోజు విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు వేడుకలు జరపాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం ఎంతో సంతోషకరమైనదని అన్నారు. ఈ ప్రపంచానికి ఇంజనీర్లను మహానుభావుడు సృష్టికర్త విశ్వకర్మ భగవానుడని గుర్తు చేశారు. అంతకుమునుపు ఈ.యస్.ఆర్ వ్యాపార సబదాయము దగ్గర ఏర్పాటుచేసిన గాయత్రి మాత శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జెండా ఆవిష్కరణ మహోత్సవం చేశారు. అనంతరం దేవాలయంలో జరిగిన ఈ యజ్ఞ మహోత్సవంలో విఘ్నేశ్వర ఆరాధన కలిసారాధన పుణ్యాహవాచనం అభిషేకం కార్యక్రమాలను ప్రధాన రిత్విక్లు ఈ దు మూడి విశ్వరూపాచారి శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్ఛారణలతో ఐదుగురు దంపతులు ఈ క్రతువును నిర్వహించారు. జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారి మాట్లాడుతూ మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి విశ్వకర్మ కౌశల్ యోజన పథకమును ఏర్పాటుచేసి చేతివృత్తుల వారిని ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర పీసీ కమిషన్ సభ్యులు కుందుర్తి గురవాచారిని రాష్ట్ర నాయకులను విశ్వబ్రాహ్మణ సమాజం సభ్యులు ఘనంగా శాలవాలు కప్పి పూలమాలతో సత్కరించారు.కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పొన్నపల్లి బ్రహ్మానందం ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీ చక్ర ఉపాసకులు శ్రీశైల స్వామీజీ అద్దంకి వెంకట యశ్వంత్ సాయి తేజ మెమోరియల్ ట్రస్ట్ అధినేత అద్దంకి వెంకట అజయ్ బాబు జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఈ దు మూడి రవి ప్రసాద్ జిల్లా ప్రచార కార్యదర్శి ఈ దు మూడి ప్రసాద్ ఉద్యోగ సంఘం నాయకులు సుబ్బారావు, మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఈదుమూడి వీరబ్రహ్మం, పోతకమూరి బాలయ్య, ఈది మూడు కోటేశ్వరరావు, పాటి సుబ్బారావు, చిన్న వీరయ్య, గురు బ్రహ్మాచారి, గట్టుపల్లి శ్రీనివాసులు, పాటి.వీరనారాయణ లింగాల సురేష్, సన్నమూరి భద్రయ్య, సురేష్ బ్రహ్మంగారి ఆలయ నిర్వహకురాలు నరసమ్మ తదితరులు ఉన్నారు.

---

## గొప్ప విద్యా ప్రదాత శామ్యూల్ జార్జి

- జార్జి ఆశయ సాధనలో వెనక్కి తగ్గం
- జార్జి విద్యాసంస్థలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం
- మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్
- శామ్యూల్ జార్జికి ఘన నివాళి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 17)

వెనక బడిన పశ్చిమ ప్రకాశానికి ఉన్నత విద్యను చేరువ చేయాలనే లక్ష్యంతో జార్జి విద్యాసంస్థలు స్థాపించటం జరిగిందని, ఆ క్రమంలో బడుగు, బలహీన వర్గాలకు తమ విద్యాసంస్థల ద్వారా ప్రయోజనం చేకూరుతుందని మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. స్వర్గీయ సామ్యూల్ జార్జి 18 వ వర్ధంతి ,జార్జి స్మృతి- 2024 ని పురస్కరించుకొని మార్కాపురం లోని శామ్యూల్ జార్జి ఇంజనీరింగ్ కాలేజీ లో జరిగిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం లో వారు పాల్గొన్నారు. ముందుగా జార్జి సమాధి వద్ద నివాళులు అర్పించిన సురేష్, కమిషనర్ విజయలక్ష్మి . అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టరు సురేష్ మాట్లాడుతూ జార్జి ఆశయ సాధనకు కృషి చేసి జార్జి విద్యాసంస్థల ద్వారా పేదలకు ఉన్నత విద్యను మరింత చేరువ చేస్తామన్నారు. ఈ క్రమంలోనే జార్జి ఇంజనీరింగ్ కళాశాలకు నాక్ గుర్తింపు రావడం సంతోషంగా ఉందని, కళాశాలను రాబోయే సంవత్సరాల్లో డీమ్డ్ యూనివర్సిటీ స్థాయికి తీసుకు పోవడానికి కృషి చేస్తున్నామన్నారు. జార్జి విద్యాసంస్థల పై ఈ ప్రాంత ప్రజలు చూపుతున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల అభివృద్ధి కి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. అనంతరం కళాశాల లోనీ శామ్యూల్ జార్జి కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజా జయ రావు, ఎస్‌జీఐటీ ప్రిన్సిపాల్ రాజబాబు, డీన్ డాక్టర్ మస్తానయ్య, పాస్టర్ ఆంద్రుస్, ఫాథర్ జాన్ అరోమ్, రెవరెండ్ సీహెచ్ యేసు దాసు, ఆర్‌సీఎం సిస్టర్స్, దైవజనులు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, జార్జి సంస్థల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

---

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 17)

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మార్కాపురం ఎంపీడీవో తోట చందన తెలిపారు. మార్కాపురం మండలం రాయవరంలో మంగళవారం తల్లి కోసం మొక్క" అనే కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒకరోజు ప్రత్యేక ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించారు. పాఠశాల దశ నుంచే మొక్కలు నాటడం అలవర్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.అనంతరం మండలం రాయవరంలోని ప్రభుత్వ పాఠశాలను ఎంపీడీవో తోట చందన ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని రికార్డులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా చూడాలని ప్రధానోపాధ్యా యులకు ఎంపీడీవో సూచించారు. మెనూ ప్రకారం నాణ్యతగా మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందజేయాలన్నారు. భోజనంపై విద్యార్థులు ఫిర్యాదులు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డియల్ డిపిఓ భాగ్యవతి, ఏపీవో జీవరత్నం, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శ్రీనివాసులు యాదవ్, సహాయక సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.





---

## రెవిన్యూ కార్యక్రమంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు





(షణ్ముఖ వెలుగు, రాచర్ల, సెప్టెంబర్ 17)

మండల కేంద్రమైన రాచర్ల మండల రెవిన్యూ కార్యాలయంలో మంగళవారం మండల విశ్వ బ్రాహ్మణ సంగం ఆధ్వర్యంలో చేతి వృత్తుల వారి ఆరాధ్యదైవం విశ్వకర్మ జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంఆర్‌వోలు, ఎంపీడీవోలు, భారతి భాయ్, వెంకటరామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కటికె యోగానంద్, గోపిరెడ్డి జీవన్ రెడ్డి, దప్పిలి కాసిరెడ్డి, చిట్టెం ఆరోగ్యం, మాదరి మనోహర్, ఆళ్లగడ్డ వీరాచారి తదితర తెలుగుదేశం నాయకులు,విశ్వబ్రాహ్మణ సంగం నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, రాచర్ల, సెప్టెంబర్ 17)




మండలంలోని అనుములపల్లి వద్ద గల శ్రీ మంజునాథ ఆయుర్వేద వైద్యశాల యందు ఆయుర్వేద వైద్యులు ఆకుల నాగేశ్వరుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం జనసేన భారతీయ జనతా పార్టీ నాయకుల సమక్షంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యొక్క 74 వ జన్మదిన వేడుకలు కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ, తెలుగుదేశం రాచర్ల మండల పార్టీ అధ్యక్షుడు కటికె యోగానంద్ ,రాచర్ల మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పుట్ట బాలకృష్ణ, నారిశెట్టి కరుణాకర్ ,రాచర్ల టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీ దప్పిలి కాశిరెడ్డి, బిజెపి నాయకులు పులి నారాయణ ,తదితర నాయకులు ,వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్లాంట్ ఫర్ మదర్ కార్యక్రమం










(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 17)

పర్యావరణాన్ని కాపాడుతున్న చెట్టు. మన కన్నతల్లి లాంటిదని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ చెట్టు నాటి దాని సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. "స్వచ్ఛతా హీ సేవా" కార్యక్రమాల్లో భాగంగా ఉపాధి హామీ పథకం క్రింద మంగళవారం ఒంగోలు నియోజక వర్గం, కరవది గ్రామంలోని పి.ఆర్.ఆర్. జిల్లా పరిషత్ హై స్కూలులో "ప్లాంట్ ఫర్మదర్" పేరుతో మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. స్కూలు ప్రాంగణంలో ఈ సందర్భంగా విద్యార్ధులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తల్లిని ఎంత ప్రేమగా చూసుకుంటామో మనం నాటిన మొక్కను కూడా అంతే ప్రేమతో చూసుకోవాలని చెప్పారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. జిల్లా యంత్రాంగం కూడా ఈ దిశగా ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. తామంతా మొక్కలు నాటుతామని, వాటిని జాగ్రత్తగా పెంచుతామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్ధులతోనూ, ఉపాధి పథకం కూలీలతోనూ, స్థానికులతోనూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్ధులు 100 కొబ్బరి మొక్కలు నాటారు. అనంతరం స్కూలు ప్రాంగణాన్ని, విద్యార్ధులకోసం తయారు చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రాగిజావ ను ఆమె రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డ్వామా పి.డి. అర్జునరావు, జడ్.పి. సి.ఈ.ఓ. మాధురి, డి.పి.ఓ. ఉషారాణి, ఆర్.డి.ఓ. సుబ్బారెడ్డి, ఎం.ఈ.ఓ. కిషోర్, ప్రిన్సిపాల్ పి.వి.రవికుమార్, సర్పంచ్ డి.కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ పి. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 17)

గిద్దలూరు నగర పంచాయతీలో స్వచ్ఛతాహిసేవా కార్యక్రమం కమిషనర్ వెంకట దాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు . గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయం నుంచి గాంధీ బొమ్మ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, ప్రధాన వీధులను శుభ్రపరుస్తూ ప్రతిజ్ఞకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ పరిసరాలను వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్యానికి చాలా మంచిదని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ టిడిపి నాయకులు పాలుగుళ్ళ శ్రీనివాసరెడ్డి (చిన్న శ్రీను), కౌన్సిలర్ బిళ్ళా రమేష్, లొక్కు రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## " బీసీ కాలనీ వాసులను ఆదుకోండి"

### జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసిన కాకాణి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 17)

సర్వేపల్లి నియోజకవర్గం, మనుబోలు మండలం, మనుబోలు గ్రామం లోని బీసీ కాలనీలో వినాయకుని నిమజ్జనం సందర్భంగా, బాణసంచా కాల్పుల్లో జరిగిన సంఘటనలో ప్రమాదం సంభవించి, చుట్టుపక్కల ఇళ్లు దెబ్బ తినడం, కాలనీవాసులు గాయపడటం, బాలుడు మహేష్ మరణించడంతో బీసీ కాలనీలో విషాదఛాయలు అలుము కున్నాయి. మనుబోలు మండలం, బీసీ కాలనీలో జరిగిన సంఘటనను పరిశీలించిన అనంతరం స్పందించి, పేదలు నివసించే బీసీ కాలనీలో దెబ్బతిన్న ఇళ్ల మరమ్మత్తులకు, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించడంతోపాటు, ప్రాణాలు కోల్పోయిన బాలుడి కుటుంబానికి నష్టపరిహారం అందించేందుకు తక్షణమే తగు చర్యలు తీసుకోవల్సిందిగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

## సుంకేసుల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో స్వచ్ఛత హి సేవ




(షణ్ముఖ వెలుగు, పెద్దదోర్నాల, సెప్టెంబర్ 17)

దోర్నాల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోనీ సుంకేసుల పరిధిలోని అంగన్వాడి కేంద్రాలలో సెక్టార్ సూపర్వైజర్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తలపెట్టిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని , పౌష్టికాహారమాస ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐటీసీ ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ సోమా వెంకట్రావు మాట్లాడుతూ మన ఇల్లు మన స్కూలు మన పరిసరాలు, మన గ్రామాన్ని ప్రతిరోజు కూడా పరిశుభ్రంగా ఉంచుకుంటూ పర్యావరణాన్ని కాపాడడం ద్వారా ఎలాంటి రోగాలు దరిచేరకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడికి ఉంది అని తెలియజేశారు. స్వచ్ఛత హి సేవ అవగాహన ర్యాలీని నిర్వహించి మానవహారాన్ని చేపట్టడం జరిగింది. సూపర్వైజర్ లక్ష్మిదేవి మాట్లాడుతూ అంగన్వాడీల అందించే అన్ని రకాల పౌష్టికాహార పదార్థాలను ప్రతి ఒక్క గర్భవతి , బాలింత తమ విధిగా అందుకుని వాటిని ఆయా తల్లులు మాత్రమే వినియోగించుకొని తద్వారా వారి యొక్క ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడం ద్వారా వారి బిడ్డ యొక్క ఆరోగ్యాన్ని, వారి యొక్క వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తాయని తెలియజేశారు. ప్రతిరోజు చిరుధాన్యాలు ఆకుకూరలు విధిగా ఆహారంగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మీదేవి, ఐటీసీ ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ సోమా వెంకట్రావు, ఎఫ్ ఎల్ యన్ డిస్టిక్ కోఆర్డినేటర్ సుబ్బారావు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉలవపాడు ప్రభుత్వ హై స్కూల్లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 17)

మండల కేంద్రమైన ఉలవపాడు ప్రభుత్వ హైస్కూల్ నందు మంగళవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమం హెడ్ మాస్టర్ శివ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఇందులో భాగంగా పాఠశాలలోని 9 నుండి 15 సంవత్సరాల విద్యార్థులకు.. మధ్యాహ్నం భోజనం తర్వాత ఆల్బెండజోల్.. టాబ్లెట్స్‌ను అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగుల రహిత ఆంధ్ర ప్రదేశ్... ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ బాలల ఆరోగ్యమే.. దేశానికి సౌభాగ్యం.. అని వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ శివ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు ఆదిశేషయ్య, సుధాకర్ బాబు, ఏఎన్ఎం సరిత ఆశ వర్కర్ లక్ష్మి పాల్గొన్నారు.

## దళితులను కులం పేరుతో దూషించిన కల్లూరు గ్రామస్తులు

### తెలుగుదేశం పార్టీ ఇరువర్గాల మధ్య ఘర్షణ

### మేము తెదేపా కార్యకర్తలమే మాపై వైసీపీ రంగు వేయద్దు

### కల్లూరు కండ్రిగ తెదేపా యూత్



(షణ్ముఖ వెలుగు సూళ్లూరుపేట ఇంచార్జీ, సెప్టెంబర్ 17)

తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం కల్లూరు గ్రామంలో కులం పేరుతో దూషించారని తెలుగుదేశం పార్టీ ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. దేశంలో అణగారిన వర్గాల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో బడుగు ,బలహీన వర్గాల కోసం సమాజంలో ఒక విలువగా బతకాలని అంటరానితనం రూపుమాపి ప్రతి ఒక్కరు సమానమేనని రాజ్యాంగంలో పొందుపరిస్తే కానీ ప్రస్తుత సమాజంలో బడుగు బలహీన వర్గాల వాళ్లను కులం పేరుతో దూషించడం ఆనవాయితీగా మారిపోయింది. ఇదే క్రమంలో కల్లూరు పంచాయతీలో కల్లూరు గ్రామంలోని ఇట్టిగుంట మల్లికార్జున యాదవ్, ఇట్టిగుంట నాగప్రసాద్, ఇట్టుగుంట ధనంజయులు, షేక్ సలీం, షేక్ రహీమ్ భాష, కులం పేరుతో దూషించి కల్లూరు గ్రామం నుండి సుమారు 50 మందిని ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న కల్లూరు కండ్రిగ దళితవాడకు కత్తులు,కర్రలతో దొమ్మిగా వెళ్లి దళితులను కులం పేరుతో దూషించి మీరు మమ్మల్ని ఎదిరించి మాట్లాడితే మీరు ఈ గ్రామంలో లేకుండా చేస్తామని ఎవరిని వదలమని కులం పేరుతో దూషిస్తున్న క్రమంలో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో మళ్లీ దళితులపైనే కేసులు పెట్టి మీరు వైసీపీ పార్టీకి చెందిన వారిని పార్టీ రంగు మాపై రుద్దడం ఎంతవరకు కరెక్ట్ అని దళిత సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఘర్షణ జరిగిన ఇరువర్గాలు తెలుగుదేశం పార్టీకి చెందిన వారే,, కానీ ఒక వర్గానికి వైసిపి రంగు పూయడం మంచిది కాదని మేమందరం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలమని, నారా చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ అభిమానులమని కల్లూరు కండ్రిగ తెలుగుదేశం పార్టీ యూత్ తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో మేము ఎన్నో కష్టాలు పడ్డామని తెలుగుదేశం పార్టీ అధికారంలో ఒక రావడానికి మా వంతుగా ఎంతో కృషి చేశామని మా కృషికి ఫలితం వైసీపీ రంగు మా మీద రుద్దడం మంచిది కాదని కల్లూరు కండ్రిగ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం మాపై కేసులు పెట్టారు. మనందరి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ వస్తుందని మనం మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని కలగన్న మాకు అదే తెలుగుదేశం పార్టీ నాయకులు మాపై కేసులు పెట్టి మమ్మల్ని ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసమని తెలిపారు. ఎస్సై అజయ్ కుమార్ ను వివరణ కోరగా ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగిందని ఇరువురు ఇరువురుపై ఎఫ్ ఐ ఆర్ ఫైల్ చేశామని, కల్లూరు పంచాయతీలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ సిబ్బందిని పికిట్టుకు పంపామని ఎస్సై తెలిపారు.

## ఇవి పెరియర్ రామస్వామి 145వ జయంతి

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 17)

మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోని ఏపీ స్టేట్ పెన్షన్ అసోసియేషన్ భవనం నందు. ఇవి.పెరియర్ రామస్వామి 145వ జయంతి సందర్భంగా దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ ద్రావిడ ఉద్యమ నేత సంఘ సంస్కర్త హేతువాది సామాజిక ఉద్యమకారుడు ఇవి పెరియార్ రామస్వామి నాయకర్ 145 వ జయంతి సందర్భంగా నివాళులర్పించడం జరిగింది. ఆయన ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా ఉండాలంటే సమానంగా ఉండాలి, అలాంటి పరిస్థితి రావాలంటే విద్య ద్వారానే ముందుకెళ్లాలి. తమిళనాడు రాష్ట్రంలో రాజకీయ నాయకుడిగా తన చిన్న వయసులోనే కాంగ్రెస్ పార్టీలో చేర్చడం జరిగింది. మనువాదుల వ్యవస్థను దూరం చేసి దళిత బహుజనులను సమాజంలో విద్య ద్వారానే బాగుపడుతుంది. అని చెప్పి చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి పెరియర్ రామస్వామి నాయకర్. స్వతంత్ర పోరాటంలో కూడా ఆయన పాత్ర ఎంతో కీలకంగా ఉన్నది. ప్రతి వ్యక్తి కులవృత్తులు మానుకొని జనజీవన స్రవంతిలో కలిసిపోండి అని చెప్పిన వ్యక్తి ఇవి పెరియర్ రామస్వామి నాయకర్. భారతదేశంలో ఉన్నటువంటి మహాత్మ జ్యోతిరావు పూలే అంబేద్కర్. సమానుడిగా రామస్వామి నాయకర్. డప్పు మరియు జానపద కళాకారులు రాష్ట్ర అధ్యక్షులు ఆదిరాల ఆదాము మాట్లాడుతూ పెరియర్ రామస్వామి నాయకర్ దేశంలో గర్వించదగ్గ వ్యక్తి అని అన్నారు. అదేవిధంగా అంబేద్కర్ సమర్థుడు అని చెప్పడం జరిగింది. దళిత నాయకులు మాచవరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాలందరు కూడా ఏకం చేసిన మహెూన్నత వ్యక్తి పేరు రామస్వామి నాయకర్ అన్నారు. స్వతంత్ర పోరాటంలో కూడా ఈయన పాత్ర కీలకంగా ఉందని అన్నారు అందరు కూడా ఈ యొక్క సిద్ధాంతంతో బహుజన సిద్ధాంతంతో ఈ ఒక దేశాన్ని పంపించారని అన్నారు. శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర ప్రజా హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గురజాల అప్పారావు మాట్లాడుతూ పెరియర్ రామస్వామి నాయకర్ దేశంలో రాష్ట్రంలో ఇలాంటి మహానుభావులు యొక్క జయంతి కార్యక్రమం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఆయన బీసీలకు ఆయన యొక్క చట్టం కోసం ఎంతో పోరాటం చేసిన వ్యక్తి అని మహాత్మ జ్యోతిరావు పూలే అక్క సిద్ధాంతం కోసం బహుజన సిద్ధాంతం కోసం పనిచేసిన వ్యక్తులని అని అన్నారు.



## ఉలవపాడులో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ర్యాలీ

### ముఖ్య అతిథిగా హాజరైన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు








(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 17)

మండల కేంద్రమైన ఉలవపాడులో మంగళవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ హైస్కూల్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీ అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఇంటి చుట్టుపక్కల పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే, గ్రామం మొత్తం పరిశుభ్రంగా ఉంటుందన్నారు. పారిశుద్ధంపై నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. అధికారులు, కార్మికులు పారిశుధ్య నిర్వహణపై బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. రాబోయే వర్షాకాలంలో వ్యాధులు పొంచి ఉంటాయని, అవి ప్రబలకుండా గట్టి చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులకు సూచించారు. గ్రామాల అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, ప్రతి పంచాయతీకి ఇటీవల విడుదలైన ఆర్థిక సంఘం నిధులను ప్రాధాన్యత క్రమంలో ఖర్చు పెట్టుకోవాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు సూచించారు. మొదట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి, అంబేద్కర్ విగ్రహం వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించి, మానవహారంగా నిలబడ్డారు. పరిసరాలు పరిశుభ్రతపై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయ, ఎంఈఓ శివనాగేశ్వరరావు, సర్పంచ్ నాగలక్ష్మి, కార్యదర్శి విజయమ్మ, సిడిపిఓ అరుణ, మండల టిడిపి అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి సుదర్శి శ్రీను, ఉలవపాడు గ్రామ టిడిపి అధ్యక్షుడు అంచుపోగు వాసు, మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు సన్నెబోయిన ప్రభావతి, మండల తెలుగు యువత అధ్యక్షుడు తొట్టెంపూడి మాల్యాద్రి, పార్టీ నాయకులు చింతల సింగయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రావినూతల రమేష్, బడితల శివప్రసాద్, సాంబమూర్తి, అమ్మనబ్రోలు శివ, శ్రీహరి చిరితోటి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమానికి సంపూర్ణ కృషి చేస్తా

- అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేశాం
- రాష్ట్ర అధికారులను కలిసి సంక్షేమంపై విజ్ఞాపనలు ఇవ్వండి
- జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారి సదారావు.
- అట్టహాసంగా సాగిన ఏపీఈజేయూ 4వ జిల్లా మహాసభ
- మహాసభకు జిల్లాలోని అన్ని యూనియన్ల ప్రతినిధులు హాజరు
- యూనియన్లు జేఏసీగా ఏర్పడి జర్నలిస్టుల సంక్షేమానికి పనిచేద్దాం
- మహాసభలో ముక్తకంఠంగా పిలుపునిచ్చిన
- యూనియన్ల ప్రతినిధులు
- వరద బాధితులకు అండగా నిలుస్తామని యూనియన్ ప్రతినిధులు ప్రకటన

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 17)

జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమానికి సంపూర్ణ కృషి చేస్తానని జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారి (డీడీ) సదారావు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని టౌన్ హాల్ (శ్రీ రేబాల లక్ష్మీ సరసారెడ్డి ఏసీ (జూనియర్) స్మారక భవనం) లో ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఏపీఈజేయూ) జిల్లా అధ్యక్షులు ఉడతా రామకృష్ణ అధ్యక్షతన, రాష్ట్ర నాయకులు ఉడతా శరత్ కుమార్ అతిథులను ఆహ్వానించగా.. 4వ జిల్లా మహాసభ అట్టహాసంగా సాగింది. ఈ సమావేశానికి డీడీ సదారావు ముఖ్య అథిదిగా, ప్రత్యేక ఆహ్వానితులుగా ఏపీఈజేయూ రాష్ట్ర కన్వీనర్ మేకపాటి మాల్యాద్రి నాయుడు, గౌరవాధ్యక్షులు వేల్పుల శేషా చలపతి, గౌరవ సలహా దారులు గుండాల ప్రతాప్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమాచార శాఖ డీడీ సదారావు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు మంజూరు చేశామని వెల్లడించారు. యూనియన్లు అన్నీ ఏకతాటిపైకి రావడం శుభ పరిణామమని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, ఇళ్ల స్థలాలు వంటి పలు అంశాలపై రాష్ట్ర అధికారులను కలిసి విజ్ఞాపనలు ఇవ్వాలని సూచించారు.

**పోరాటాలకు సంసిద్ధం : మేకపాటి మాల్యాద్రి**

ఏపీఈజేయూ రాష్ట్ర కన్వీనర్ మేకపాటి మాల్యాద్రి నాయుడు మాట్లాడుతూ.. తమ యూనియన్ స్థానిక పత్రికల సంపాదకులు, జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూనే ఉన్నామని పేర్కొన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్ల కోసం తమ యూనియన్ రాష్ట్ర వ్యాప్తంగా రాజీలేని పోరాటాలు చేస్తుందని స్పష్టం చేశారు. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో నూతన కమిటీలు ప్రకటిస్తామని వెల్లడించారు.

**కలిసికట్టుగా పనిచేయాలి : శేషా చలపతి**

యూనియన్ గౌరవాధ్యక్షులు వేల్పుల శేషా చలపతి మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టుల సంక్షేమానికి కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. జర్నలిస్టుల అందుకునేందుకు తన వద్ద ఒక ట్రస్ట్ ఉందని దాని ద్వారా నిధులు సమీకరించి, అనారోగ్య సమస్యల వలన ఆర్థికంగా ఇబ్బందులలో ఉండే సంపాదకులు, జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకోవాలని సూచించారు.

**ఏకతాటిపైకి రావడం శుభ పరిణామం ప్రతాప్ రెడ్డి**

యూనియన్ గౌరవ సలహాదారులు గుండాల ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలలో ఉన్న యూనియన్లన్నీ ఏకతాటిపైకి రావడం శుభ పరిణామమని అన్నారు. యూనియన్లన్నీ కలిసి కట్టుగా జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు.

యూనియన్లు జేఏసీగా ఏర్పడాలి : శివ కుమార్ పిలుపు

ఏపీఈజేయూ 4వ జిల్లా మహాసభ ప్రధాన ఉద్దేశం యూనియన్లు



జేఏసీగా ఏర్పడేందుకే అని ఏపీఈజేయూ నూతన జిల్లా అధ్యక్షులు గట్టుపల్లి శివకుమార్ స్పష్టం చేశారు. తమ దృష్టికి వచ్చే స్థానిక పత్రికల సంపాదకులు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని వెల్లడించారు. యూనియన్లు జేఏసీగా ఏర్పడితే జర్నలిస్టుల సంక్షేమంలో మెరుగైన ఫలితాలు వస్తాయని, అందరూ కలిసి త్వరలోనే ఓ వేదిక మీద జేఏసీ ఏర్పాటుకు కృషి చేద్దామని వెల్లడించారు. యూనియన్ల నాయకులు మాట్లాడుతూ ఏపీఈజేయూ 4వ జిల్లా మహాసభకు విచ్చేసిన పలు యూనియన్ల నాయకులు ప్రసంగించారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పీ. బాలకృష్ణ, జాప్ జిల్లా అధ్యక్షులు డీ. నరేష్ కుమార్, ఏపీజేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ. శేఖర్ బాబు, ఏపీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్. శ్రీనివాసులు, ఏపీఎంఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం. శ్రీహరి, ఏపీడబ్ల్యూజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఎన్. మునీంద్ర, ఏ.పీ.ఈ.ఆర్.యూ జిల్లా కార్యదర్శి ఆర్. రమేష్ బాబు మాట్లాడుతూ యూనియన్లు అందరూ ఏకతాటిపైకి వచ్చి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. 2019లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వచ్చే పరిస్థితి వచ్చి చివరకు అటకమీదకు చేరిందని అన్నారు. గత ప్రభుత్వంలో చివరలో ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పి ఆన్ లైన్ లో జర్నలిస్టులు దరఖాస్తులు కూడా నమోదు చేసుకున్నారని, అది కూడా అటకెక్కిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇకపై ఇలా కాకుండా ముందుగానే జేఏసీగా ఏర్పడి ఇళ్ల స్థలాల సాధనకు కృషి చేద్దామని పిలుపు నిచ్చారు. విజయవాడ వరద బాదుతులకు అండగా యూనియన్లు కూడా స్పందించాలని.. అందరూ కలిసి ఒక మొత్తాన్ని కలెక్టర్ కు అందజేద్దామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పత్రికల సంపాదకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఏపీఈజేయూ నూతన జిల్లా కమిటీ అధ్యక్షుడిగా గట్టుపల్లి శివకుమార్, ప్రధానకార్యదర్శిగా వెలశిరి కుమార్ , కోశాధికారిగా మాటేటి రత్నప్రసాద్ , గౌరవ అధ్యక్షులు వేల్పుల శేషాచలపతి , గౌరవ సలహాదారులు గా గుండాల ప్రతాప రెడ్డి ,ఉపాధ్యక్షులుగా డి.వరప్రసాద్, సి. సరళ , ఎన్. సరస్వతి,కె. ఉదయ్ కుమార్ రెడ్డి ,షేక్.రిజ్వాన్ ,ఎ.వెంకటేశ్వర్లు ,సహాయకార్యదర్శిలుగా డి.ఉదయ్ కుమార్, జి. సునీల్ కుమార్ ,కె.వెంకటరమణ , వి .మధుసూదన్ రావు ,కె గోపి , కార్యవర్గ సభ్యులు గా టి.రమేష్ ,జె. సుజిని ,షేక్.రఫీ, పి. చక్రధర్ , షేక్.జకావుల్లా వీరందరిని రాష్ట్ర కన్వీనర్ మేకపాటి మేకపాటి మాల్యాద్రి వీరందరినీ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

# పొదిలిలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 17)

పొదిలి నగర పంచాయతీ కమిషనర్ పూసల శ్రీనివాసులు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ పట్టణ అధ్యక్షుడు ముల్లా ఖుద్దూస్, మాజీ ఉప సర్పంచ్ షేక్ జిలాని భాష, శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీ రావు , ఏఈ భూపాల్ రెడ్డి , మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి , సచివాలయ సిబ్బంది, హెల్త్ డిపార్ట్మెంట్ ఏఎన్ఎంలు, మున్సిపాలిటీ సిబ్బంది ,తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొని నగర పంచాయతీ కార్యాలయం దగ్గర నుంచి స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం ద్వారా ర్యాలీ చేస్తూ పెద్ద బస్టాండ్ సెంటర్లో మానాహరంలో గునుపూడి భాస్కర్ మాట్లాడుతూ నగర పంచాయతీ పారిశుధ్య కార్మికులు పరిశుభ్రత విషయంలో అందిస్తున్న సేవలకి పట్టణ ప్రజలు కూడా పరిశుభ్రత విషయంలో పూర్తి సహకారం అందించాలని మన పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ప్రజలందరూ ఆరోగ్యకరంగా ఉంటారన్నారు. అందరూ అక్టోబర్ 2 వరకు కొనసాగే స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం చిన్న బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.

# వరద బాధితులు సహాయార్థం రూ.40,000 విరాళం



(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, సెప్టెంబర్ 17)

ఒంగోలులో సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్‌ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి విజయవాడ వరద బాధితులకు సహాయంగా మద్దిపాడు మండలం వెల్లంపల్లి గడ్డం రవి, మందపల్లి శ్రీనివాసరావు, మొనపాటి రామకృష్ణ, కావూరి విజయ్ రాజు రూ.40,000లు విరాళాలు అందజేశారు. వారికి ఎమ్మెల్యే విజయ్ కుమార్ అభినందనలు తెలిపారు.

# మా గోడు వినండి ప్లీజ్




## నెల్లూరు ప్రభుత్వ వైద్యశాల నందు కాంట్రాక్టు నర్సుల నిరసన దీక్ష తొమ్మిదవ రోజుకు చేరుకున్న దీక్ష కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 17)

కాంట్రాక్టు నర్సులుగా పనిచేస్తున్న మమ్ములను శాశ్వత ప్రాతిపదిపై ఉద్యోగ అవకాశాలు కల్పించాలని రాష్ట్ర యూనియన్ పిలుపుమేరకు గత తొమ్మిది రోజులుగా నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టిన ప్రభుత్వంలో ఎలాంటి చల్లడం లేదని కాంట్రాక్టు నర్సులు ఆవేదన చెందారు. రాష్ట్ర యూనియన్ పిలుపుమేరకు గత సోమవారం నుండి నెల్లూరు ప్రభుత్వ వైద్యశాల నందు కాంట్రాక్టర్ నర్సులు తమ ఉద్యోగాలను శాశ్వత ప్రాథమిక నియమించాలని ఆందోళన కార్యక్రమం చేపట్టా రూ. శాశ్వత ప్రాతిపదికపై నియమించేందుకు తమకు గతంలో ఇచ్చిన 115 జీవో అడ్డంగా ఉందని ఆ జీవోను రద్దుచేసి తమను శాశ్వత ప్రాతిపదిపై నియమించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ వైద్యశాలలో పనిచేస్తున్న సుమారు 300 మంది కాంట్రాక్టర్ నర్సులు గత సోమవారం నుంచి వివిధ రీతుల్లో నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నారు. గతంలో అప్పట్లో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రస్తుత ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మమ్మల్ని అప్పట్లో కాంట్రాక్టు ప్రాతిపదిపైన నియమించడం జరిగిందన్నారు. కానీ అన్ని అర్హతలు ఉన్నా మేము కాంట్రాక్టు నర్సులుగా కొనసాగుతున్నామని, ఎలాంటి అర్హతలు లేకపోయినా ఏఎన్ఎంలు గా ఉన్నటువంటి వారికి శాశ్వత ప్రాదికపై నర్సులుగా అవకాశాలు కల్పిస్తున్నారని వారు వాపోయారు. ఈ విధంగానే కొనసాగితే భవిష్యత్తులో తమ పరిస్థితి అగోమగోచిత్రంగా తయారవుతుందని వారు ఆవేదన చెందారు. ఇప్పటికైనా తమ పరిస్థితిని అర్థం చేసుకొని తమ్ములను ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేసుకుని 115 జీవన రద్దుచేసి తమకు శాశ్వత ప్రాతిపదిపై అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

# స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న సబ్ కలెక్టర్




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 17)

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణం లో నిర్వహించిన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాత బస్టాండ్ సెంటర్లో రోడ్డు ఊడిచి శుభ్రత పాటించడం ద్వారా జరిగే మంచి గురించి వివరించారు. కార్యక్రమంలో కమిషనర్ కిరణ్, తెదేపా నేతలు కందుల రామిరెడ్డి, వక్కలగడ్డ మల్లిఖార్జున్, షేక్ మౌలాలి, తాళ్లపల్లి సత్యనారాయణ, బిజెపి నాయకులు పీవీ కృష్ణారావు, జనసేన నాయకులు సురేష్, వీరయ్య,సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత మన జీవన విధానంలో భాగం కావాలి

## కలెక్టర్ తమీమ్ అన్సారియా




షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 17)

పరిసరాల పరిశుభ్రత మన జీవన విధానంలో ఒక భాగం కావాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి.ఏ. తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించేలా “స్వచ్ఛతా హీ సేవా” పేరుతో మంగళవారం ప్రకాశం భవనం నుండి మినీ స్టేడియం వరకూ నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆమె జండా ఊపి ప్రారంభించారు. మినీ స్టేడియం వరకూ 1.8 కిలో మీటర్లు సాగిన ఈ ర్యాలీని ముందుండి ఆమె నడిపించారు. మెప్మా, పంచాయతీ రాజ్, ఒంగోలు మున్సిపాలిటీ సిబ్బంది, విద్యార్థులు సుమారు 1500 మంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు. మినీ స్టేడియంలో వీరితో మానవహారం ఏర్పాటు చేయించి, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు తమ వంతు బాధ్యత నిర్వహిస్తామని కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఆయా అంశాలపై ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ద్వారా అక్టోబరు 1వ తేదీ వరకు “స్వభావ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత” అనే నినాదంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కేవలం 15 రోజులు మాత్రమే ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ పరిసరాల స్వచ్ఛత అనేది మన జీవన విధానంలో విడదీయరాని భాగం కావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమాలలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. పారిశుధ్య కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు కూడా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్టెప్ సి.ఈ.ఓ. లోకేశ్వరరావు, మెప్మా పి.డి రవికుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, డి.పి.ఓ. ఉషారాణి, డిప్యూటీ డి.ఈ.ఓ. సామా సుబ్బారావు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇతర మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.




# కొండ్రెడ్డి ఆశీస్సులు తీసుకున్న పవన్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 17)

గునపాటి పవన్ సాయిరెడ్డి తన జన్మదినం సందర్భంగా మంగళవారం నెల్లూరులోని ఆదాల క్యాంపు కార్యాలయంలో విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో విజయ డెయిరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి జన్మదినం జరుపుకుంటున్న పవన్ సాయిరెడ్డికి స్వీట్స్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శుభఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో గునపాటీ రఘు, చిన్న, షమీర్ తదితరులు ఉన్నారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ఘనంగా భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకలు

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 17)**

భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకలను పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, ప్రకాశం జిల్లా వారి ఆధ్వర్యంలో జిల్లా బి.సి.స్టడీ సర్కిల్ కార్యాలయము, పాత రిమ్స్ భవనముల సముదాయం, ఒంగోలు నందు భగవాన్ విశ్వకర్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి కార్యక్రమము జరిపి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిలుగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లోకేష్ , ఒంగోలు పార్లమెంటరీ నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పి.సాయిబాబా , జిల్లా విశ్వ బ్రాహ్మణ సెక్రటరీ సుబ్రమణ్యం, జిల్లా లోని విశ్వ బ్రాహ్మణ కుల సంఘ నాయకులు, జిల్లా గిరిజన సంక్షేమాధికారి పి. జగన్నాధరావు , జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత అధికారి యం. అంజల , ఇతర విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు, సహాయ బి.సి. సంక్షేమాధికారులు ఒంగోలు, మార్కాపురం, గిద్దలూరు వారు వసతి గృహ సంక్షేమాధికారులు, జిల్లా బి.సి. స్టడీ సర్కిల్ కార్యాలయపు సిబ్బంది, జిల్లా బి.సి. సంక్షేమశాఖ కార్యాలయపు సిబ్బంది పాల్గొని, ఘనంగా విశ్వకర్మ జయంతి నిర్వహించారు.

# కాకు నవీన్ కుటుంబానికి దద్దాల పరామర్శ

**రూ.15,000 ఆర్థిక సాయం అందజేత**





**(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 17)**

పామూరు మండలం బుక్కాపురం పంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు కాకు పెద్ద గంగయ్య కుమారుడు కాకు నవీన్ ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయం తెలుసుకొని నేడు ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి రూ. 15000 ఆర్థిక సహాయం చేశారు..ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాని భరోసా కల్పించిన కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ రాధాకృష్ణ, వైసీపీ నాయకులు కాకు గంగయ్య, కుర్రా నాగరాజు, కొలనీడి వెంగళరావు, పిన్నబోయిన నరసింహులు, మట్టే అంకబాబు, కుర్రా నాగభూషణం, చింతం సుధాకర్,నియోజకవర్గం ఎస్సీ వైసీపీ నాయకులు కటికల వెంకటరత్నం, ఆదిరాయణ రెడ్డి, గోబ్బిళ్ల శ్రీను, నాని, జేమ్స్, గంజి రవీంద్ర, గోన దానయ్య,ఈర్ల శ్రీను,వైసీపీ నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ మర్రి రాజు మరియు తదితరులు పాల్గొన్నారు..

# వరద బాధితులకు ఏపీ ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోసియేషన్

**రూ.5 లక్షల ఆర్థిక సాయం**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, సెప్టెంబర్ 17)**

ఆంధ్రప్రదేశ్ ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయార్థం నిర్వహించిన విరాళాల సేకరణలో భాగంగా సేకరించిన సుమారు 5 లక్షల రూపాయలు డిడిని మంగళవారం అసోసియేషన్ సభ్యుల ద్వారా రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫ్లెక్స్ ప్రింటింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పృధ్వి రాంబాబు, రాష్ట్ర అధ్యక్షులు రావూరు రాజశేఖర్, రాష్ట్ర సెక్రెటరీ మహదేవ్, ఉపాధ్యక్షులు సుధాకర్, ట్రెజరర్ నాగబాబు, గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ ఖాజా పాల్గొన్నారు.

# పొదిలి పట్టణంలో పర్మినెంట్ స్టాండ్‌లు ఏర్పాటు చేయాలి

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యం.రమేష్**

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 17)**

రవాణా రంగం కార్మికులు సంక్షేమానికి బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు పొదిలి పట్టణంలో పర్మినెంట్ స్టాండ్‌లను ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యం.రమేష్ అన్నారు. మంగళవారం ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ కార్మికుల సమస్యలపై పొదిలిలో ధర్నా జరిగింది. అనంతరం పొదిలి మండలం తహశీల్దార్ యం.వి.క్రిష్ణారెడ్డికి వినతిపత్రం ఇచ్చారు.ఈ ధర్నాలో యం.రమేష్ మాట్లాడుతూ స్వయం శక్తితో ఉపాధి పొందుతూ పట్టణ ,గ్రామీణ ప్రాంతాలకు అనుసంధానంగా ఉన్న ప్రేవేట్ ట్రాన్స్ పోర్ట్ కార్మికుల సంక్షేమానికి బోర్డును ఏర్పాటుచేయాలన్నారు.పొదిలి పట్టణంలో పర్మినెంట్ స్టాండ్లు లేకపోవడంతో ఆటో,టాటా ఏస్ దోస్త్ వాహనం కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.మరొకవైపు జి.ఓ.నెం.31తీసుకొచ్చి అన్నిరకాల రుసుములు 25శాతంపైగా పెంచడం మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా మారిందని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన వాహన మిత్రను ఈ ప్రభుత్వం కొనసాగించాలన్నారు. ప్రమాదాలు జరిగిన డ్రైవర్లుపై క్రిమినల్ కేసులు నమోదుకు దారితీసే భారత న్యాయ సంహిత చట్టంలోని 106లో 1,2 సెక్షన్లు రద్దు చేయాలన్నారు.ప్రభుత్వమే కార్మికులందరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని,60 సంవత్సరాలు నిండిన కార్మికులందరికి 6వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు ఎద్దు నగేష్,సుబ్బయ్య, ఎ రాము, శామ్యేల్, వెంకట్రావు, ప్రసాద్, రోశయ్య, శివలు పాల్గొన్నారు.






# కనిగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఖాజావలిని సన్మానించిన గుంటగాని

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 17):**




కనిగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఖాజావలి గారిని ఆంధ్రప్రదేశ్ దళిత రైతు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గుంటకల్ పేతురు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు గుంట గాని పేతురు పలు సమస్యలను సిఐ ఖాజావలి దృష్టికి తీసుకురావడం జరిగింది. కనిగిరి నియోజకవర్గంలో ముఖ్యంగా కనిగిరి పరిసర ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనారిటీలపై జరుగుతున్న దాడులను,భూ ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకుని దళితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సిఐ ఖాజావలి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనార్టీలపై జరుగుతున్న దాడుల విషయంలో సంఘం ద్వారా మా దృష్టికి తీసుకుని వస్తే కచ్చితంగా నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని బాధితులకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు . ఈ సందర్భంగా పేతురు, సంఘ సభ్యులు సిఐ ఖాజావలికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దళిత రైతు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ గుంటగని పేతురు, రాష్ట్ర యువత అధ్యక్షుడు గుంట గాని రాంప్రసాద్, స్టేట్ జనరల్ సెక్రటరీ మురహరి శ్రీనివాసులు, కనిగిరి టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు బత్తుల రత్తయ్య మరియు సంఘ సభ్యులు. వి.మోషే, వి. ఏసేబు, పి. ప్రసాద్, ఆర్. సుగుణ రావు, వి. దేవిడ్, ఎం. షడ్రాక్ మరియు స్థానిక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మార్తాల భాస్కర్ మనోజ్‌ను పరామర్శించిన వైసీపీ ఇన్చార్జి దద్దాల

**వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 40 వేలు ఆర్థిక సహాయం అందజేత**

**కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ నాయకులు**

**(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 17)**

మండలంలోని కంబాలదిన్నె గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మార్తాల మాల్యాద్రి కుమారుడు మార్తాలా భాస్కర్ మనోజ్ ఇటీవల రోడ్డు గాయపడ్డాడు విషయం తెలుసుకున్న కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి రూ.40000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబానికి భరోసాను కల్పించారు .కార్యక్రమంలో జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య పామూరు సీనియర్ నాయకులు ఒమేగా రామిరెడ్డి , బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్ రెడ్డి, సర్పంచ్ నీలం వెంకట రమణయ్య, కనిగిరి నియోజకవర్గం ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, నక్క మాల్యాద్రి రెడ్డి, పిచ్చాలా తిరుపతిరెడ్డి, ఇరగల వెంకటేశ్వర రెడ్డి, ఎంపీటీసీ నీలం శ్రీరాములు, నీలం వెంకటేశ్వర్లు, రోసి రెడ్డి, వైయస్ రెడ్డి వెంకటరెడ్డి, కాకర్ల నరసింహ , పిచ్చల బ్రహ్మారెడ్డి, సుబ్బారెడ్డి, హెచ్ఎంపాడు నాయకులు ఆదినారాయణ రెడ్డి, తాతపూడి నాని, గోన జేమ్స్, గంజి వెంకటేశ్వర రెడ్డి, గొబ్బిళ్ళ శ్రీను, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# భక్తి శ్రద్ధలతో విశ్వకర్మ జయంతి



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 17)**

సృష్టికర్తగా, ఆహార ప్రదాతగా, దేవశిల్పిగా పూజలందుకునే విరాట్ విశ్వకర్మ జయంతిని గిద్దలూరు పట్టణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పట్టణంలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో, మండల రెవిన్యూ కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవాన్ చిత్ర పటానికి పూజలు నిర్వహించారు. సకల కళలకు, రకరకాల వృత్తులకు ఆద్యుడు, నాగరికతకు మూలపురుషుడు అయిన విశ్వకర్మ జయంతి సందర్భంగా సకల వృత్తి కళాకారులకు విశ్వకర్మ భగవానుని అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలకు శుభం కలగాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ కమిటీ సభ్యులు, పట్టణ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలకు ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చేయాలి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 17)**

మంగళవారం నెల్లూరులోని జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయం నందు జెడి వెంకటేశ్వరరావును నెల్లూరు జిల్లా గొర్రెల సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తల కృష్ణయ్య , జిల్లా అధ్యక్షులు గుమ్మడి అరుణమ్మ ఈఎంసి జగ్గారెడ్డి, డైరెక్టర్లు కలసి అభినందించినారు. అనంతరం జేడీతో బత్తల కృష్ణయ్య మాట్లాడుతూ మినీ గోకులం షెడ్‌లోని గొర్రెల సొసైటీలకు ఇవ్వాలని ప్రతి గ్రామంలోని గొర్రెలకు ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చేయాలని కోరారు. తిక్కవరం గుండ్లమడక హాస్పిటల్లో డాక్టర్లు లేని కారణంగా జవాలు దెబ్బతింటున్నాయని వెంటనే పశువుల డాక్టర్లను నియమించాలని కోరారు.

# అపార్ట్మెంట్ పైనుంచి జారిపడి వ్యక్తి మృతి





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 17)**

ఈ నెల 17వ తేదీ న ఉదయం సుమారు 7 గంటల ప్రాంతంలో కనిగిరి టౌన్ లోని వెన్నెల అపార్ట్మెంట్ సమీపంలో కొత్తగా నిర్మిస్తున్న అపార్ట్ మెంట్‌కు నీరుపడుతూ ఎర్రంరెడ్డి చెన్నారెడ్డి(65) ప్రమాదవశాత్తు జారిపడి తలకు బలమైన గాయం కలిగి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం పై మృతుని తమ్ముడైన ఎర్రంరెడ్డి అంకిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కనిగిరి పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పక్కా గృహాలు ప్రారంభించిన కూటమి నేతలు





**(షణ్ముఖ వెలుగు, రాచర్ల, సెప్టెంబర్ 17)**

గౌతవరం పంచాయతీలో పూర్తయిన ప్రభుత్వ పీఎంఏవై గ్రామీణ పక్కా గృహాలను అధికారులు , కూటమి నాయకులు ప్రారంభించారు. ప్రధానమంత్రి మోడీ పుట్టినరోజు కూడా గౌతవరం గ్రామంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది.

# సర్పంచ్ ఆకుమల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, సెప్టెంబర్ 17)**



సర్పంచ్ ఆకుమాల శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. బీ చెర్లొపల్లి పంచాయతీ సచివాలయం వద్ద ప్రజలతో సచివాలయం నుండి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్ నాయక్ పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం గ్రామం ప్రధాన కూడలిలో మనవహారం నిర్వహించారు ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని సర్పంచ్ ఆకుమాల శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం పంచాయతి కార్యదర్శి బాలకోటయ్య, ఉపాధి హామీ పథకం సిసి రామన్ నాయక్, టి ఏ రాణి, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లా ఎజిటి యుపిఎస్ఎస్ నూతన కార్యవర్గం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 17)

ప్రకాశం జిల్లా ఎజిటి యుపిఎస్ఎస్ నూతన కార్యవర్గం సోమవారం పొదిలి పట్టణంలోని ఎన్జీవో హోమ్ లో రాష్ట్ర అధ్యక్షులు వాకాటి హరికృష్ణ, పొదిలి యూనిట్ అధ్యక్షులు చిట్టెం శెట్టి వెంకట కృష్ణారావు ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా కొత్త మద్ది సురేష్, ప్రధాన కార్యదర్శిగా బట్టు పిచ్చయ్య, కోశాధికారిగా ఏరువ వెంకటరామయ్య, సహాధ్యక్షులుగా గుంటిక శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా ముత్యాలపాటి వెంకటేశ్వర్లు, నలబోలు కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా ఆళ్ల చెరువు విక్రమార్కుడు, నలబోలు వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా సూరం రాగవీణను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గిరి శ్రీనివాస్, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దాసరి గురుస్వామి రాష్ట్ర కార్యదర్శి దాసరి రాజు, గాండ్ల సామాజిక వర్గం ప్రజలు పాల్గొన్నారు.






# విద్యార్థిని కుటుంబానికి రూ.8 లక్షల ఆర్థిక సాయం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 17)

ఒంగోలు హర్షిణి కాలేజిలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న జరుగుమల్లి మండలం పచ్చవ గ్రామానికి చెందిన వర్ధిముక్కల భావన ఆత్మ హత్య చేసుకుంది ఈ ఘటన పై హర్షిణి కాలేజి వద్దకు వెళ్లి యాజమాన్యంతో మాట్లాడి చనిపోయిన విద్యార్ధిని తల్లికి రూ.8,00,000 లక్షల రూపాయలు ఇప్పించడం జరిగింది. దళిత హక్కుల పరిరక్షణ సమితి నాయకులు నీలం నాగేంద్రంతో పాటు సుజన్ మాదిగ, దార అంజయ్య కాకుమాను రవి తదితరులు పోలిస్ అధికారులో కూడా వాగ్వాదానికి దిగి ఉదయం 7 గంటల నుండి సాయంత్రం వరకు ఉంది విద్యార్థినికి రిమ్స్ హాస్పిటల్ లో పోస్ట్ మార్టం చేయించి స్వగ్రామానికి పంపిచారు

# తుమ్మగుంటలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం




(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 17)

పట్టణంలో తుమ్మగుంట సర్పంచ్ రత్తమ్మ ఓబులేసుల ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం సర్పంచ్ రత్తమ్మ. ఓబులేసుల ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. కనిగిరి తుమ్మకుంట పంచాయతీ స్కూల్ వద్ద ప్రజలతో స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని సర్పంచ్ ఇండ్ల రత్తమ్మ ఓబులేసు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు. సర్పంచి ఇండ్ల రత్తమ్మ ఓబులేసు. స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణకు కృషి చేద్దాం

## చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 17)

1 నుంచి 19 వయసు గల పిల్లలందరూ నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు.మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా ముక్కు కాశిరెడ్డి గిరిజన కాలని నందు గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వైద్య ఆరోగ్యాశాఖ,ఎ ఎన్ ఎమ్ లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి పిల్లలందరికి నులిపురుగుల నివారణ కొరకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, చేతుల శుభ్రత పాటిస్తే నులి పురుగుల వ్యాప్తి చెందకుండా అరికట్టవచ్చని అన్నారు. అలాగే బహిరంగ మల విసర్జన చేయవద్దని అన్నారు.నులిపురుగుల వల్ల రక్తహీనత, బలహీనత, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, శారీరకంగా ఎదగకపోవడం వంటి సమస్యలు ఏర్పడుతాయని దీని ద్వారా చదువులో వెనుక బడుతారని, భవిష్యత్తు పాడవుతుందని వివరించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రతను పాటించాలని సూచించారు. సంవత్సరానికి రెండు సార్లు ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు వి. జయశ్రీ,పారా లీగల్ వాలంటీర్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు,ఆశా కార్యకర్తలు,పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తిమ్మారెడ్డిపల్లిలో స్వచ్ఛతా హి సేవ




(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, సెప్టెంబర్ 17)

మండలంలోని తిమ్మారెడ్డిపల్లిలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ కూడలి అరుణ దశరథ పాల్గొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి సొంత గ్రామమైన తిమ్మారెడ్డిపల్లి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయబడిన స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ సచివాలయ సిబ్బంది హెల్త్ డిపార్ట్మెంట్ పాల్గొని మానవహారంగా ఏర్పడి స్వచ్ఛత శుభ్రత అవగాహన కల్పించారు. వీధులలో తిరుగుతూ స్వచ్ఛత కార్యక్రమం లో పాల్గొని మురుగు కాలవలు, రోడ్లు, మరుగుదొడ్లు వాడకం, ప్లాస్టిక్ నిషేధం పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వీధుల్లో తిరిగారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులు, వి.ఆర్.ఓ బదుర్ల, ఈ.ఎ అనిల్ రెడ్డి, డి.ఎ కరిముల్లా, ఆర్. బి. కె సుమ, వెల్ఫేర్ అసిస్టెంట్ పి నాగేశ్వరి, ఎం. ఎల్. హెచ్. పి చిన్ని తల్లి, ఎ. ఎన్. ఎమ్ కూడలి సుహాసిని, ముక్కు శ్రీనివాసులు రెడ్డి, కందుల రామిరెడ్డి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం పరిశీలించిన సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం




(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, సెప్టెంబర్ 17)

కె. యం. సి. ఏ, ఎలిమెంటరీ స్కూల్ కే ఏ ఎం హై స్కూల్ నందు మధ్యాహ్న భోజనని సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు. అనంతరం మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన పథకం సక్రమంగా జరగాలని అన్నారు. పిల్లలకు భోజనాన్ని నాణ్యంగా అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం ఎంపీటీసీ పాప బత్తిని నాగేశ్వరరావు, కనిగిరి నియోజకవర్గ యస్సి నాయకులు కటికల వెంకటరత్నం కార్యదర్శి షకీలా మహిళ కానిస్టేబుల్ భారతి, హెచ్. యం దిబ్బమడుగు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఫిలిప్స్, వార్డు సభ్యులు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి సొంతింటి కల నిజం చేయుటమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం

## ప్రధాన మంత్రి అవాస్ యోజన గృహాలను ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 17)

పేదవారి సొంతింటి కలను నిజం చేయటమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు.. గిద్దలూరు మండలం, ఉయ్యాలవాడ పంచాయతీలోని, సింగంపల్లె గ్రామంలో లబ్ధిదారుల యొక్క ప్రధాన మంత్రి అవాస్ యోజన పక్కా గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారికీ గ్రామ నాయకులు మేళాతాళాలతో పూలమాల శాలువాలు వేసి ఘణ స్వాగతం పలికారు. గ్రామంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టి నూతనంగా నిర్మించిన గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఎమ్మెల్యే మాట్లాడి రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి నివాస గృహం ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి పక్కా గ్రహాలను అందచేసా _మన్నారు. ఈ సందర్భంగా గృహ యజమానులకు ప్రభుత్వ ధ్రువ పత్రాలను అందచేశారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన ప్రధానమంత్రి జన్మదిన వేడుకల్లో పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, రాష్ట్ర బీసీ నాయకులు బైలడుగు బాలయ్య, స్థానిక సర్పంచ్ జంపారపు భాస్కర్, మాజీ సర్పంచ్ గోపాల కృష్ణ, చిన్న నాగిరెడ్డి, కాయల సుబ్బారావు, దాసరి విజయరాజు, చంద్రశేఖర్, కొమ్మునూరి పాపయ్య, రమేష్, మునిస్వామి రెడ్డి, అల్లూరిస్వామి, రవి, కాంత్, వెంకీ, శేషయ్య, రంగనాయకులు, మరియు సర్పంచులు, మాజీ సర్పంచులు టీడీపీ ముఖ్య నాయకులు, హౌసింగ్ అధికారులు, మండల అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# వరదబాధితులకు నరసాయపాలెం, మారెల్లగుంటపాలెం గ్రామస్తుల విరాళం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 17)

విజయవాడ వరద బాధితుల సహాయార్థం సంతనూతలపాడు ఎమ్మెల్యే. బి.ఎన్ విజయకుమార్ ఆదేశాల మేరకు నరసాయపాలెం , మారెల్లగుంటపాలెం గ్రామస్తుల నల్లూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 111116 నగదు విరాళం విజయ్ కుమార్కు అందజేశారు. నల్లూరి శ్రీనివాసరావు 21116, పోలవరపు రాఘవస్వామి 10,000, మన్నం సుబ్బారావు 10,000, కామేపల్లి శేషయ్య 10,000, గోగినేని సుబ్రమణ్యం 10,000, బత్తుల సత్యనారాయణ 10,000, చిడిపోతు వెంకటేశ్వర్లు 10,000, నల్లూరి మధుబాబు 10,000, వడ్డంపూడి వెంకటేశ్వర్లు 5,000, యలమూర్తి అనిల్ 5,000, నల్లూరి హనుమంతరావు 5,000, కాకి శైలజ (సర్పంచ్ )5,000, పొతినేని శ్రీనివాసరావు రూ.1,11,111, మొత్తంగా పెదకొత్తపల్లి పంచాయతీ నుండి రూ.2,22,227 రూపాయలను ఎమ్మెల్యేకు అందజేశారు.



# మండల ప్రజాపరిషత్, రెవిన్యూ కార్యక్రమంలో ఘనంగా విశ్వకర్మ జయంతి



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, సెప్టెంబర్ 17)

మండల కేంద్రమైన మండల రెవిన్యూ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయాళ్లలో మంగళవారం చేతి వృత్తుల వారి ఆరాధ్యదైవం విశ్వకర్మ జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, ప్రజా పరిషత్ కార్యలయ సిబ్బంది పాల్గొన్నారు.



# దివ్యాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ











**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు సెప్టెంబర్ 17)**

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆలింకో, హైదరాబాద్ , జిల్లా యంత్రాంగం వారి సమన్వయంతో, అంబేద్కర్ భవన్, యర్రగొండపాలెంలో దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్, అధికారులు మార్కాపురం డివిజన్ అభివృద్ధి అధికారి సాయి కుమార్ , ఈ.ఓ.ఆర్.డి అధికారి రాజశేఖర్ రెడ్డి, దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి. అర్చన, ఇతర శాఖ అధికారులు. ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. షుమారు 11 లక్షలు విలువైన పరికరాలను మొత్తం 40 మంది లబ్దిదారులకు అందులో “21 బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్స్, ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, వాకింగ్ స్టిక్స్ మొదలైన సహాయక పరికరాలు పంపిణీ చేశారు.

## గిద్దలూరులో అట్టహాసంగా మోడీ జన్మదిన వేడుకలు

### ముఖ్య అతిథిగా గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి
### 75కెజిల కేక్ కటింగ్
### భారత్ విశ్వగురువుగా మారడం మోదీ ప్రతిభే
### రాష్ట్రాభివృద్ధికి కలిసికట్టుగా కృషి







**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 17)**

గిద్దలూరు పట్టణంలో మంగళవారం ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మ దినోత్సవాన్ని గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు సెంటర్ లో అట్టహాసంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని 75కెజీల భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ భారత్ విశ్వ గురువుగా మారడం ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిభే అన్నారు. గిద్దలూరు నియోజకవర్గ ప్రజల తరపున ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. విశిష్ట అతిథి గా జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,రాష్ట్ర కిసాన్ మోర్చ కార్య వర్గ సభ్యులు పిడత ల రమేష్ రెడ్డి,జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పు రీ శ్రీనివాసులు,జిల్లా ఒ బి సి ప్రధాన కార్యదర్శి బాదూళ్ళ,రమేష్,పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,సీనియర్ నాయకులు శివ పురం రవి,కేతిగుంట్ల సుబ్బా రాయుడు, గిద్దలూరు కౌన్సిలర్ లు లొక్కు రమేష్ , బి.చంద్రశేఖర్,ఎన్డీఏ కూటమి బీజేపీ, టీడీపీ జన సేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచ్ శ్రీరామ పద్మావతి ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

**(షణ్ముఖ వెలుగు, సీఎస్‌పురం, సెప్టెంబర్ 17)**

సర్పంచ్ శ్రీరామ పద్మావతి ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. చంద్రశేఖరాపురం పంచాయతీ సచివాలయం వద్ద ప్రజలతో సచివాలయం నుండి ర్యాలీ నిర్వహించారు. సిఎస్‌పురం ప్రధాన కూడలిలో మనవహరం నిర్వహించారు ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని సర్పంచ్ శ్రీరామ్ పద్మావతి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం ఈఓఆర్‌డి సుందరరామయ్యసార్ సర్పంచి శ్రీరామ పద్మావతి కార్యదర్శి సింగంపల్లి రాంప్రసాద్ సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం






**(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, సెప్టెంబర్ 17)**

సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. గుడిపాటిపల్లి పంచాయతీ సచివాలయం వద్ద ఈ ఓ ఆర్ డి తాతపూడి సుకుమార్ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు సచివాలయం నుండి ర్యాలీ నిర్వహించారు గుడిపాటిపల్లి ప్రధాన కూడలిలో మనవహరం నిర్వహించారు ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ఈఓఆర్‌డి తాతపూడి సుకుమారు, సర్పంచి కటికల రిబ్కా వెంకటరత్నం, ఎంపీటీసీ పాప బత్తిని నాగేశ్వరరావు, కార్యదర్శి షకీలా ,సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## జాతీయ నులి పురుగుల దినోత్సవం





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 17)**

జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ శరత్ చంద్ర ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితి పొదిలి నగర పంచాయతీ కమిషనర్ పి. శ్రీనివాసరావు పాల్గొన్నారు. డాక్టర్ శరత్ చంద్ర మాట్లాడుతూ హ్యాండ్ వాష్ గురుంచి నులి పురుగుల మాత్రల ఉపయోగాలు గురుంచి అవగాహన కలిగించడం జరిగింది. ప్రతి 6 నెలలకి ఒకసారి తప్పనిసరిగా ఈ మాత్రలు తీసుకోవాలని లేక పోతే రక్తహీనత వస్తుందని తెలియచేశారు. తదుపరి కమీషనర్ , శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావు పిల్లలకి మాత్రలు మింగించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ మెరీనా, కేజీబీవీ హెడ్ మాస్టర్ అనురాధ, ఏఎన్‌ఎం కె విజయ, సిబ్బంది పాల్గొన్నారు.

## బిరదవోలులో నిర్మించిన పక్కా ఇళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి






**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 17)**

పీఎం ఆవాస్ యోజనలో భాగంగా పొదలకూరు మండలం బిరదవోలులో నిర్మించిన పక్కా ఇళ్లను సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రారంభించారు. సోమిరెడ్డికి బిరదవోలు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామస్తులను పేరుపేరునా పలకరించడంతో పాటు ప్రజా సమస్యలపై సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరా తీశారు.

## రేపు ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా షేక్ సైదా ప్రమాణ స్వీకారోత్సవ ర్యాలీ

### హాజరుకానున్న రాష్ట్ర కాంగ్రెస్ అగ్ర నేతలు
### జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలి
### డీసీసీ అధ్యక్షుడు షేక్ సైదా



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 17)**

ఈ నెల 19వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షునిగా ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి ఆశీస్సులతో తాను ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు షేక్ సైదా తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఏఐసిసి సిడబ్ల్యుసి, పూర్వ పిసిసి అధ్యక్షులు నీలకంఠాపురం రఘువీరారెడ్డి మాజీ కేంద్ర మంత్రివర్యులు జెడి శీలం, మాజీ రాజ్యసభ సభ్యులు రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్ రెడ్డి తులసి రెడ్డి, మాజీ శాసనసభ్యులు , రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ మస్తాన్వలి, మాజీ ఎమ్మెల్యే బాపట్ల జిల్లా డిసిసి అధ్యక్షులు ఆమంచి కృష్ణమోహన్, ఏపీ సీసీ ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, నంద్యాల జిల్లా టిసిసి అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్, ఏపీసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇదా సుధాకర్ రెడ్డి, ఒంగోలు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తుర్కపల్లి నాగలక్ష్మి, అలాగే రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు పాల్గొంటారని సైదా తెలిపారు . జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలు నాయకులు కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సైదా కోరారు.

**కార్యక్రమం వివరాలు....**

19వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు ఒంగోలు లాయర్ పేట లోని సాయిబాబా గుడి వద్ద గల టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహం వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి 11 గంటలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రమాణస్వీకారం సభ జరగనున్నట్లు సైదా తెలిపారు.

## ఖేలో ఇండియాకు కంభం పాలిటెక్నిక్ విద్యార్థి ఎంపిక




**(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 17)**

కంభం ఎస్వీకేపీ కళాశాలకు చెందిన సివిల్ మొదటి సంవత్సరం చదువుతున్న రామిరెడ్డి ప్రసన్న ఖేలో ఇండియాకు జంప్ రోప్ లో ఎంపికైనది. సెప్టెంబర్ నెల12 నుండి 14 వరకు నాందేడ్‌లో జరిగిన నేషనల్ జంప్ రోప్ ఛాంపియన్ షిప్‌లో ఆఫీషియల్‌గా ఎంపిక కాగా,ఆమెను స్థానిక ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. అనంతరం ఖేలో ఇండియాకు ఎంపికైనట్లు, అక్టోబర్‌లో నేపాల్‌లో కూడా జరిగే ఛాంపియన్ షిప్‌లో పాల్గొననున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జే.సాయిబాబు రెడ్డి తెలిపారు. ఒలంపిక్స్‌నే లక్ష్యంగా సాధన చేస్తున్నట్లు ప్రసన్న తెలిపింది.